



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 244, పేజీలు - 09

మంగళవారం, డిసెంబర్ 12, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## విద్యావ్యవస్థ, ఉద్యోగాలలో

# ఎవరిది పైచేయి.?

### - బీఆర్ఎస్సా.? కాంగ్రెస్సా.?






**హైదరబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని, విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు ఇస్తామని, మండలానికో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచుతామని మేనిఫెస్టోలో పేర్కొంది. అదే విధంగా ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంతోపాటు కాలేజీకి వెళ్లే విద్యార్థులకు విద్యా భరోసా కింద రూ.5 లక్షల గ్యారెంటీ కార్డు ఇస్తామని ప్రకటించింది. 18 ఏళ్లు దాటిన విద్యార్థికి స్కూటీ ఇస్తామని ప్రకటించింది. నిరుద్యోగులకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసిన రూ.10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని ప్రకటిచింది. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చింది. అంగన్వాడీ టీచర్ల వేతనాలు రూ.18 వేలకు పెంచుతామని ప్రకటిచింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలతోపాటు హామీలు అమలు చేస్తామని తెలిపింది.

#### గెలిపించిన ఓటర్లు

కాంగ్రెస్ మేనిఫెస్టోకు ఆకర్షితులైన యువత, నిరుద్యోగులు, విద్యార్థులు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో పట్టం కట్టారు. ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం కొలువు దీరింది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. 11 మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. దీంతో రెండు గ్యారంటీలను శనివారం అమలు చేశారు. దీంతో ఇప్పుడు మేనిఫెస్టో అమలుపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టింది. దీంతో ఇప్పుడు గత బీఆర్ఎస ప్రభుత్వం విద్య, ఉద్యోగాలకు ఏం చేసింది.. కాంగ్రెస్ ఏం చేయబోతుంది అన్న చర్చ జరుగుతోంది.

#### మేనిఫెస్టోలోనే జాబ్ క్యాలెండర్..

కాంగ్రెస్ తన మేనిఫెస్టోలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఏప్రిల్ ఒకటిన గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేస్తామని తేదీలతో సహా మేనిఫెస్టోలో పేర్కొనడం గమనార్హం. జూన్ 1న గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలకు నోటిఫికేషన్ వెల్లడిస్తామని తెలిపింది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు విడతల్లో 2 లక్షల ఉద్యోగాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

#### విద్యకు ప్రాదాన్యం..

ఇక విద్యకు కూడా ప్రాధాన్యం ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. ఇందులో భాగంగా 6లో

## కాశ్మీర్‌లో ఎన్నికలకు

# సుప్రీం ఆదేశాలు

### - ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కీలక తీర్పు

- కేంద్రం నిర్ణయంలో జోక్యానికి నిరాకరణ
- జమ్మూ కశ్మీర్ కు తిరిగి రాష్ట హెూదా
- కేంద్రం, ఈసీకి సుప్రీం ఆదేశాలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడంతో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఉన్న అడ్డంకులు తొలిగిపోయాయి. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశాలపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు తీర్పు సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించడం ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడంపైనా కీలక వ్యాఖ్యలు చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించి కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించింది. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన కేసులో తీర్పును చదివిన సీజేఐ డీవై చంద్రచూడ్ జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పునరుద్ధరణకు చర్యలు 6లో

## రైతుభరోసా విడుదలకు

# సీఎం గ్రీన్ సిగ్నల్

- రైతులకు రేవంత్ శుభవార్త
- అన్నదాతల అకౌంట్లలోకి యాసంగి పెట్టుబడి సాయం
- రైతు బంధు మాదిరిగానే డబ్బులు వేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త వినిపించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించిన రేవంత్ సర్కారు ఇప్పుడు రైతులు ఎప్పుడెప్పుడా 6లో

## విశాఖలో టైకూన్ జంక్షన్

# చుట్టూ రాజకీయం

- టైకూన్ కూడలి వ్యవహారంపై జనసేన ఆందోళన
- జనసేన లీడర్ నాదెండ్ల మనోహర్ అరెస్ట్
- వైజాగ్ రావాలా అంటూ పవన్ స్ట్రాంగ్ రియాక్షన్



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** విశాఖపట్నంలోని టైకూన్ జంక్షన్ వ్యవహారం రాజకీయంగా ముదురుతోంది. టైకూన్ కూడలి మూసివేత అంశంపై జనసేన పోరాటం ఉధృతం చేస్తోంది. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ బిల్డింగ్‌కు వాస్తు దోషం ఉంటే రోడ్డును మూసేస్తారా అంటూ ప్రశ్నిస్తున్న జనసేన నేతలు సోమవారం నిరసన చేపట్టారు. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ దీనికి మద్దతు ప్రకటించారు. వాస్తుదోషం ఉందనే కారణంతో టైకూన్ కూడలి నుంచి వీఐపీ రోడ్డుకు వెళ్లే మార్గాన్ని మూసివేశారంటూ వైజాగ్ నోవాటెల్ హెూటల్ వద్ద నాదెండ్ల 6లో

## యువ న్యాయవాదులకు

# అండగా లా నేస్తం

### - లా నేస్తం నిధులు జమ చేసిన సీఎం జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ సోమవారం లా నేస్తం నిధులు విడుదల చేశారు. 2807మంది న్యాయవాదులకు 2023-24 సంవత్సరానికి సంబంధించి రెండో విడత లా నేస్తం నిధులు విడుదల చేశారు. ఆరు నెలలకు సంబంధించి వారికి ఆర్థిక సాయాన్ని అకౌంట్లలో జమ చేశారు.

ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 6069 మంది న్యాయవాదులకు మేలు జరిగిందని చెప్పారు జగన్. నాలుగున్నరేళ్ల కాల వ్యవధిలో వైసీపీ ప్రభుత్వం మొత్తం రూ.49.51 కోట్లు వారికి అందజేసిందని వివరించారు.

#### జూనియర్ న్యాయవాదులకు అండగా

న్యాయవాద వృత్తిలో స్థిరపడాలనుకునేవారికి, కెరీర్ ప్రారంభించేవారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు సీఎం జగన్. అందుకే వారికోసం ఈ పథకం ప్రారంభించామన్నారు. జూనియర్ న్యాయవాదులు వారి కాళ్లపై వారు నిలబడేందుకు 6లో

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా

### - సీఎం రేవంత్ రెడ్డితో భేటీ తర్వాత నిర్ణయం?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా సమర్పించారు. సోమవారం సాయంత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కలిశారు. టీఎస్పీఎస్సీకి సంబంధించిన ఉద్యోగ నియామకాలు, నోటిఫికేషన్లపై చర్చించారు. అనంతరం అనూహ్యంగా జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా సమర్పించారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి సమర్పించగా 6లో

## కేసీఆర్‌ను పరామర్శించిన చంద్రబాబు

### - త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు సోమవారం పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై మాజీ మంత్రి కేటీఆర్‌ను, వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేసీఆర్ పక్కన కూర్చుని మాట్లాడిన చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడిన చంద్రబాబు కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా కోలుకొని ప్రజా సేవకు రావాలని ఆకాంక్షించారు. కేసీఆర్ గారికి తుంటి ఆపరేషన్ జరిగిందని తెలిసి ఆయనతో మాట్లాడాలని వచ్చినట్లు చెప్పారు. కేసీఆర్ 6లో

# పరీక్షలన్నీ రీషెడ్యూల్.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నియామకాల ప్రక్రియలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. గత సర్కారు హయాంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన పరీక్షల్లో పేపర్ లీక్ వ్యవహారాలు, వాయిదా పర్వాలతో గందరగోళం ఏర్పడగా ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకు సిద్ధమైంది. టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిర్వహించిన, నిర్వహించాల్సిన అన్ని పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించినట్టు సమాచారం. ఇక నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారమే పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. అయితే సోమవారం టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సెక్రెటరీలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ ప్రక్షాళన, 6లో

## కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కారు ఫోకస్

- అవినీతిపై చర్యలకు రంగం సిద్ధం
- కాళేశ్వరంతో పాటు పెండింగ్ ప్రాజెక్టులపై ఉత్తమ్ సమీక్ష
- అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించిన మంత్రి ఉత్తమ్
- పెండింగ్, ఇతర ప్రాజెక్టుల పరిస్థితిపై ఆరా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలతో సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రేవంత్ సర్కార్ కరెంట్ విషయంలో అన్ని వివరాలు సమర్పించాలని ఆదేశించింది. కాగా ఇప్పుడు 6లో

## అలీ తలబ్ చెరువు తూమును పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు ఈరోజు డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువును ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ అలీ తలబ్ చెరువు అలుగు తూము నుండి నీరు బయటికి వెలువడుతుంది అని తెలియగానే వెంటనే వెళ్లి పరిశీలించడం జరిగిందని, నీరు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జేసీబీ సహాయంతో మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఔట్ లెట్ ద్వారా వెలువడుతున్న నీటి ప్రవాహం ద్వారా చెరువు దిగువన గల కాలనీ లు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, తూమును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. అదేవిధంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యూ జి ది నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ కంచె నిర్మాణం చెరువు యొక్క అలుగు నిర్మాణము చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నాం అని తెలియజేసారు. అదేవిధంగా అభివృద్ధి పనులు ప్రణాళికతో, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రతన్ నాయక్, నాయకులు కుమార స్వామి, మాధవ్, కాలనీ వాసులు హరి సురేష్, కోటేశ్వర్ రావు, విజయ్, నాగేశ్వర్ రావు, శ్రీకాంత్, చంద్ర శేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెమి క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీలో గల చర్చిలో సేమి క్రిస్టమస్ వేడుకలో భాగంగా ముఖ్యఅతిదిగా హాజరై క్రిస్టమస్ కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరి సోదరమణులకు ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఈ రోజు చర్చిలో జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. క్రిస్మస్ సోదర సోదరిమనులకు ముందస్తు కిస్టమస్ శుభకాంక్షలు తెలియచేస్తు,అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మిషనరీ సోదరులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరంభ టౌన్షిప్ కార్తీక మాస పూజలు

**- కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ లోని ఆరంభ టౌన్షిప్ లో జరిగిన కార్తీక మాస వన భోజనాల కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



అరెకపూడి గాంధీ. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ గౌడ్, వేణు గోపాల్ రెడ్డి ,రమేష్, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర రాథోడ్, రాజేష్, సరిత, అరుణ, స్వాతి, విశాలాక్షి , మానసారెడ్డి, మౌలిక, నాగరాజ , జనార్ధన్ , బసవయ్య , లోకనాథ్ రెడ్డి, దాసరి గణేష్, వెంకటేశ్వర్లు గుప్తా, సాయిరాం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గెలుపుతో వీర అభిమాని మల్లేశం పాదయాత్ర

**సంగయ్య పేట గ్రామం నుండి ఏడుపాయల వరకు పాదయాత్ర**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గెలిచిన సందర్భంగా కొల్చారం పరిధిలోని సంగయ్యపేట గ్రామానికి చెందిన వీరాభిమాని మల్లేశం సంగయ్య పేట గ్రామం నుండి ఏడుపాయల వరకు పాదయాత్రతో తన కాలినడకతో సుమారు 10 కిలోమీటర్ల తో తన మొక్కును చెల్లించుకూన సంగయ్య పేట గ్రామానికి మల్లేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునిత లక్ష్మారెడ్డి గెలుపు పొందిన సందర్భంగా తన మొక్కును చెల్లించినందుకు శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని ఆశీస్సులతో నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని ఆశిస్తూ మనసారా కోరుకుంటూ సునీత లక్ష్మారెడ్డి నిండు నూరేళ్లు తో హాయ్ కి జీవించాలని శ్రీ ఏడుపాయల వనరు భవాని ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేయాలని మనసారా కోరుకుంటూ మేకరి మల్లేశం తుంగని మల్లేశం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని ఆశీస్సులతో మనసారా దీవించాలని ఆలయ ప్రధాన అర్చకులు పార్ధ శర్మ మరియు రాజశేఖర్ పంతులు అర్చనలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించమని వారు తెలిపారు మొక్కును చెల్లించుకున్న సందర్భంగా వారికి నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునిత లక్ష్మారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు ఇలాగే మీ ప్రేమాభిమానాలు ఎల్లవేళలా ఉండాలని వారు మనసారా దీవించారు నాపై ప్రేమ అభిమానంతో సుమారుగా పది కిలోమీటర్లు నడిచేందుకు వారికి ప్రత్యేక అభినందలు వారికి కాకుండా గ్రామానికి చెందిన ప్రతి ఒక్క కార్యకర్తకు తన వంతు కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## అయ్యప్ప మహా పూజ నిర్వహించిన డాక్టర్ ఆనంద్



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రము లో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించిన 18వ సారి మాల వేసుకున్న డాక్టర్ ఆనంద్ కుమార్ ధర్పల్లి లో మహా పడి పూజ నిర్వహించారు. ఈ పూజకు సంబంధించిన పనులు తానే స్వయంగా పర్యవేక్షించుకుని రాత్రి అరటి మట్టలు తీసుకొచ్చి మూడు మండపాలు తీర్చిదిద్ది ఉదయాన్నే మహా గురుస్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు పాలాభిషేకం నేయ్యాభిషేకం విభూదాభిషేకం గంగాభిషేకం పూలాభిషేకం కుటుంబ సభ్యుల సమేతంగా వచ్చిన చుట్టుపక్కల అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం పలికి పూజను ప్రారంభించారు. డాక్టర్ ఆనంద్ తన కుటుంబ సమేతంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ముఖ్యంగా ముందుగా వినాయక పూజలు నిర్వహించి అనంతరం మురుగన్ పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి అత్యంత ఇష్టమైన అభిషేకాలు నిర్వహించటానికి గంగ నుండి నీరు తీసుకొచ్చి పవిత్ర గంగానీరుతో అభిషేకాలు నిర్వహించి పదినిమిట్టాంబడి చేసి హారతి ఇచ్చి పూజా అనంతరం అయ్యప్ప మహాభిక్ష ప్రసాదంగా స్వీకరించి తాంబూలం గురుస్వామి తిరుపతిరెడ్డి స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ అన్నదాన భిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 170 మంది అయ్యప్ప స్వాములు వచ్చి పూజలో పాల్గొనారు.

## కూటికోసం కోటి విద్యలు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో వీధి నాటకాల మాదిరిగా వారికి తెలిసిన విద్య నైపుణ్యత తో రకరకాల స్టంట్ లు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అందులో ఒకటి నాగలి ఎత్తి పట్టడమే కష్టంగా ఉండే ఈ కార్యక్రమం ఎదుటి బొంగు నిలువుగా ఎత్తి పళ్ళతో మాత్రమే పట్టుకుని సాధన చేసి పాపను వెదురు కర్రపై పడుకోబెట్టి 20 ఫీట్ల ఎత్తుగల కర్రను ఎత్తి గదువ పై ఉంచుకొని బ్యాలెన్స్ గా చేయడం పొట్టకూటి కోసం చేస్తున్నారు. అక్కడ గద్వాపై పెట్టుకుని దానికి అనుగుణంగా డాన్స్ చేస్తూ అక్కడికి వచ్చిన సామాన్య జనాన్ని మీకు తోచినంత ధన సాయము బియ్యము, కూరగాయలు సాయం చేయగలరని ఆట మొత్తం అయిన తర్వాత ఆడుగుతుంటారు. అదే వారి దినసరి ఖర్చుతో నామమాత్ర సంపాదనతో జీవితం గడుపుతున్నారు.చాలా రకాల స్టంట్లు చేస్తూ ప్రజలమన్నాన పొందుతున్నరు. వారి రోజువారి సంపాదన జరుగుతుంది. అలాంటివారికి ప్రభుత్వం ఏమైనా సహాయం చేసి వారిని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నిజాంపేట్‌లో ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకోరా.?

**-ప్రజావాణిలో బిజేపి నాయకుల ఫిర్యాదు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట్ గ్రామాలలో వివిధ సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో జరుగుతున్న కబ్జాల భాగోతాన్ని అరికట్టి



ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజాంపేట్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రగతి నగర్ ఎర్రకుంట చెరువు ఆక్రమణ, అక్రమ అనుమతులు నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై కూడా ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. గౌతమ్ కి "ప్రజావాణి" కార్యక్రమంలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నిజాంపేట్ సర్వే నెంబర్లు 334, 191, 82, 87, 233/13, 15, 96, బాచుపల్లి సర్వే నెంబర్లు 186, 301, 281, 290, 291 నందు ప్రభుత్వ భూములను గత 2 నెలలుగా ఎన్నికల సమయం కావడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో రాత్రికి రాత్రే ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, ఇంత జరిగినా అధికారులు చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలకి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడం వల్ల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఫిర్యాదులో డిమాండ్ చేసినట్లు తెలిపారు. కబ్జాలకు సహకరించిన మున్సిపల్, రెవెన్యూ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రగతి నగర్ నందు" ఎర్రకుంట" చెరువు రెండెకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న దానిలో దాదాపు అర్ధెకరం చెరువు ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు నిర్మించడం కాకుండా తప్పుడు అనుమతులు తెచ్చుకొని భారీ నిర్మాణం జరుగుతుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ సంపద ఆక్రమణ, ఆక్రమణలపై ఉక్కు పాదం మోపి పరిరక్షించాలని, అదేవిధంగా ప్రజాస్తులు కాపాడడానికి కావలసిన విధంగా నిధులు కేటాయించి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో మెలగాలి

**ముగిసిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు**



నల్గొండ (ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ సీబీఎస్ఈ స్కూల్లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర



విభాగంలో నల్గొండ ప్రథమ స్థానం ద్వితీయ స్థానంలో మహబూబ్ నగర్ తృతీయ స్థానంలో వికారాబాద్ నిలవగా బాలికల విభాగంలో సూర్యాపేట జట్టు ప్రథమ స్థానం అదిలాబాద్ జట్టు ద్వితీయ స్థానం నల్గొండ జట్టు తృతీయ స్థానం సాధించాయి వీరికి కౌన్సిలర్ తర్షణ రవికుమార్ పాఠశాల ప్రిన్సిపల్ రేచల్ మధు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ మాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ హరిచరణ్ నల్గొండ జిల్లా కార్యదర్శి అక్బర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# శభాష్ శ్రీశైలం దేవస్థానం ఈఓ పెద్దిరాజు

**ముక్కంటి మహాక్షేత్రం లో ముగిసిన కార్తీకమాసత్సవాలు**
**పలు ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యలకు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్న**
**దేవస్థానం అధికారులు శ్రీశైలం దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు**
**దర్శనానికి వెళ్లే క్యూ కాంప్లెక్స్ లో మల్లన్న భక్తులకు పాలు ఫలహారాలు అందజేశారు**

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) కార్తీకమాసంలో నాలగవ సోమవారమై భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు.





### దర్శనం ఏర్పాట్లు..

కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు ఆయా రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

### దర్శన వేళలు.

వేకువజామున గం.3.00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాతఃకాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంకాలం గం. 4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి దర్శనాలు కొనసాగుతాయి.రెండు విడతలుగా ఆర్జిత చండీ హెూమము, రుద్రహెూమం జరిపించబడుతాయి. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసంలో శ్రీస్వామివారి గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి.
భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామివార్ల అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించబడింది.
అదేవిధంగా కార్తీకమాసములో మొత్తం 13 రోజులు (భక్తులరద్దీ అధికంగా ఉండే రోజులు) శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.

### సిబ్బందికి ప్రత్యేక విధులు..

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరెడ్డి ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆర్జితసేవ క్యూలైన్లను ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

### క్యూలైన్లలో అల్పాహారం..

కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్ వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదేవిధంగా ఈ ఉదయం వేళలలో వేడిపాలు కూడా అందజేయబడుతున్నాయి.

### కార్తీకదీపోత్సవం..

భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర శివవీధి (మాడవీధి) మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

### అన్నప్రసాద వితరణ..

భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

### అడ్డు ప్రసాదాలు..

కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి.

## ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీపై
# కేంద్రం మళ్లీ మొండిచేయి

**న్యూఢిల్లీ :** ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీపై కేంద్రం మళ్లీ మొండిచేయి ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని లోక్‌సభలో కొంతమంది టీడీపీ, వైసీపీ ఎంపీలు కలిసి ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదా,ప్రత్యేక ప్యాకేజీపై ప్రశ్నించగా ఆయన దాటవేసినట్లు తెలుస్తోంది. అయితే ఏపీతో పాటు మహారాష్ట్ర ఎంపీలు కూడా పంకజ్ చౌదరిని కలిసినట్లు సమాచారం. గత ఐదేళ్లలో ఏ రాష్ట్రానికీ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదనిఆయన తోసిపుచ్చారు.కాగా.. కోవిడ్-19 దృష్ట్యా మూలధన వ్యయంలో పలు రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించే పథకాన్ని మాత్రం కేంద్రం అమలు చేసింది. ఇందులో భాగంగా 50 ఏళ్లలో తిరిగిచెల్లించేలా వడ్డీ లేని రుణాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2020-21లో రూ. 688 కోట్లు, 2021-22లో 501.79 కోట్లు, 2022-23లో 6105.56 కోట్లు కేంద్రం విడుదలచేసింది. తెలంగాణ రాష్ట్రానికి 2020-21లో రూ. 358 కోట్లు, 2021-22లో 214.14 కోట్లు, 2022-23లో 2500.98 కోట్లు విడుదల చేసింది.

# ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకంను 25 లక్షలకు పెంచాలి

**కర్నూలు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ (ఈ.హెచ్.ఎస్) పథకంను 25 లక్షలకుపెంచాలని పిఆర్టియు జిల్లా కార్యదర్శి అంగడి లోకేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించిన వైద్య సేవలను 25లక్షల రూపాయలకు పెంచి ఉత్తర్వులు జారీ చేసిందని,అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ.హెచ్.ఎస్ పథకం ద్వారా అందించే రెండు లక్షల రూపాయలను కూడా 25 లక్షల రూపాయలకు పెంపొందించాలనిపిఆర్టియు జిల్లా కార్యదర్శి అంగడి లోకేష్ తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య సమస్యలు పెరిగిపోవడంతో రెండు లక్షల ఈహెచ్ఎస్ పథకం సరిపోవడం లేదని, కావున ప్రభుత్వ ఉద్యోగులకుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఈహెచ్ఎస్ పథకాన్ని 25 లక్షలకు పెంచాలని పిఆర్టియు జిల్లా కార్యదర్శి అంగడి లోకేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీకాళహస్తిలో త్రయోదశి నంది సేవ

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయంలో సోమవారం త్రయోదశి ప్ర దోక్ష నంది సేవ నిర్వహించారు. వెండి నంది వాహనంపై స్వామి అమ్మవారి కొలువు తీర్చి చక్కగా పుష్పాలతో స్వామి అమ్మవారిని అలంకరించి. మంగళ వైద్యులతో మేల తాళాలతో ఆలయ ఆవరణంలో ఊరేగించారు. ఆపై దీప ధూప నైవేద్యం అఖండ దీపారాధన కుంభహారతి నక్షత్ర హారతి స్వామివారికి అమ్మవారికి కర్పూర హారతి సమర్పించారు. విశేషంగా భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎండీ సజ్జనార్

### - 'మహాలక్ష్మి' పథకంపై పరిశీలన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ బస్ స్టేషన్ ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పథకం అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జేబీఎస్ - ప్రజ్ఞాపూర్, జేబీఎస్ - జనగామకు వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో, బాన్సువాడకు వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులోని మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం అమలవుతున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేబీఎస్ - వెంకట్ రెడ్డి నగర్ (రూట్ నెంబర్ 18 వీ/జే) సిటీ ఆర్డినరీ బస్సులో మెట్టుగూడ వరకు ఆయన ప్రయాణించారు. అందులో మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ అందజేశారు.

### ఆర్థిక భారం తగ్గించేందుకే

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పథకానికి మంచి స్పందన లభిస్తోందని సజ్జనార్ తెలిపారు. మహిళలకు ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప పథకమని చెప్పారు. ఈ సౌకర్యాన్ని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ పథకంలో టీఎస్ఆర్టీసీ భాగస్వామ్యం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. ఉచిత బస్ ప్రయాణ స్కీమ్ కు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసి, వాటిపై 40 వేల మంది సిబ్బందికి అవగాహన కల్పించామని చెప్పారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే మహిళలందరూ స్థానికతను నిర్ధారించుకునేందుకు తమ ఆధార్ కార్డులు సిబ్బందికి చూపించి సంస్థకు సహకరించాలని కోరారు. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల రద్దీ పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సులు నడిపేలా ప్రణాళిక రూపొందించినట్లు స్పష్టం చేశారు. రద్దీ సమయాల్లో ప్రయాణికులు సంయమనం పాటించి సిబ్బందికి సహకరించాలని కోరారు.





### ఈ నెంబర్లకు కాల్ చేయండి

ఎక్కడైనా చిన్నపాటి పొరపాట్లు జరిగితే ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎండీ సజ్జనార్ సూచించారు. 24 గంటలూ అందుబాటులో ఉండే ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లకైనా లేదా 040 - 69440000, 040 - 23450033 ఫోన్ చేసి చెప్పొచ్చున్నారు. వాటిని వెంటనే సరిదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుష్రోషా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### 'మహాలక్ష్మి' మార్గదర్శకాలివే

- పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచితం వర్తింపు. తెలంగాణకు చెందిన మహిళలకే ఈ సదుపాయం.
- స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను (ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, కేంద్రం జారీ చేసిన ఏదైనా ఐడీ కార్డు) ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి. ప్రయాణించే ప్రతి మహిళకు కండక్టర్ జీరో టికెట్ జారీ చేస్తారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఫ్రీగా ప్రయాణించవచ్చు. అంతర్రాష్ట్ర సర్వీసులకు తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచితం వర్తిస్తుంది.
- ప్రత్యేక బస్సులు, స్పెషల్ టూర్ సర్వీసుల్లో ఈ పథకం వర్తించదు. అలాగే మహిళలు సామూహికంగా ఓ చోటుకు వెళ్తామన్నా ఈ పథకం వర్తించదు.

# సైంధవ్ ప్రమోషన్‌లో విక్టరీ వెంకటేష్

**విజయవాడ** విక్టరీ వెంకటేష్ తాజా చిత్రం సైంధవ్ విడుదలకు రెడీ అవుతోంది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించబోతోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు ముమ్మరం అయ్యాయి. ఈ మూవీ టీజర్ తో పాటు ఓ పాట కూడా విడుదల అయ్యాయి. ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.తాజాగా సైంధవ్ సినిమాలోని రెండో పాటను చిత్రబృందం ఇవాళ విడుదల చేయనుంది. ఈ రిలీజ్ ఈవెంట్ ను విజయవాడలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం సినిమా యూనిట్ బెజవాడకు వెళ్లింది. ఈ సందర్భంగా అందరూ కలిసి విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శకుంచుకున్నారు. టీమ్‌తో కలిసి వెంకటేష్ ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజల్లో వెంకటేష్ తోపాటు హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్, దర్శకుడు శైలేష్ కొలను, నిర్మాతలు పాల్గొన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సుల అనంతరం సాంగ్ రిలీజ్ ఈవెంట్‌కి వెళ్లారు. ప్రస్తుతం ఆలయ దర్శనానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.విజయవాడకు వెళ్లిన విక్టరీ వెంకటేష్, ఒక్కడే బాబాయ్ హోటల్‌కి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. సడెన్ గా కారులో నుంచి దిగి వచ్చి హోటల్ టిఫిన్ చేస్తున్న వారిని పలకరించారు. ఇక్కడ ఏ టిఫిన్ బాగుంటుంది? నన్ను ఏం తినమంటారు? అని అడిగారు. వెంకటేష్ అక్కడికి రావడంతో అందరూ అవాక్కయ్యారు. అక్కడున్న వాళ్లు ఇడ్లీ తినమని చెప్పడంతో, అందరితో కలిసి కూర్చొని ఇడ్లీ తింటూ సందడి చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

# కాళహస్తిలో మంత్రిరోజా పూజలు

దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి క్షేత్రానికి కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిటాక శాఖ మంత్రి రోజా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెకు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ లోకేష్ యాదవ్ ఉన్నారు.

# భారీ వర్షాలకు రంగారెడ్డి జిల్లాలో పంటకు భారీ నష్టం

**రంగారెడ్డి** ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు తెలంగాణా రైతాంగం కుదేలైంది.రంగారెడ్డి జిల్లాలో ఈదురు గాలులతో కురుస్తున్న అకాల వర్షాలకు పలు రకాల పంటలు నేల పాలయ్యాయి. మరో నెల రోజుల్లో చేతికి వస్తాయనుకుంటున్న పంటలు తడిసి పోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట లు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి.పంటలు తీవ్రంగా దెబ్బతినగా అన్నదాతలకు భారీ నష్టం సంభవించింది.జిల్లాలోని పలు మండలాల్లో రైతులు చేతికొచ్చిన పంటలను కాపాడుకునేందుకు అనేక అవస్థలు పడ్డారు. జిల్లాలో ప్రతి ఏటా లక్షా75 వేల ఎకరాల పైచిలుకు వివిధ రకాల పంటలు సాగువుతున్నాయి. కాగా, ఈ రెండు రోజుల్లో కురిసిన వర్షానికి దాదాపుగా వందలాది ఎకరాల్లో పంటలు నేల పాలైనట్లు రైతులు చెబుతున్నారు.

# కేసీఆర్‌ను పరామర్శించిన చంద్రబాబు

**హైదరాబాద్** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సోమవారం పరామర్శించారు. ఈ నేపథ్యంలో యశోద ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. చంద్రబాబు నాయుడు కు హస్పటల్ దగ్గర ఆసుపత్రి యాజమాన్యం, బీఆర్ఎస్ నేతలుస్వాగతం పలికారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు కుడా ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

# వాడివేడిగా జీవీఎంసీ కౌన్సిల్ భేటీ

**విశాఖపట్నం** విశాఖ జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం వాడీ వేడిగా సాగింది.విశా ఖలోని టైకూన్ హోటల్ కూడలి వద్ద వైసిపి ఎంపి ఎం. వి. వి సత్యనారాయ ణ భవన నిర్మాణాలు కోసం ఉన్న రోడ్డును మూసి వేయడంపై జనసేన కార్పొరేటర్లు జీవీఎంసీ కౌన్సిల్ సమా వేశంలో పాలకవర్గాన్ని నిలదీశారు. జీవీం ఎంసీ కౌన్సిల్ సమావేశం మేయర్ హరివెంకటకుమారి అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ వ్యవహారంపై జనసేత కార్పొరేటర్లు దల్లి గోవింద్ రెడ్డి, వసంతలక్ష్మి గళ మెత్తారు.విశాఖ నగరంలోని జీవీఎం సీలు రోడ్లు విస్తరణ సమయంలో చేపడుతున్న చర్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు జీవీఎంసీ కౌన్సిల్ సమా వేశంలో కౌన్సిల్ సమావేశం వాదో పవాదాలు రగడ మధ్య జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గణబాబు ఇటీవల రోడ్డు విస్తరణ విషయంలో జరుగుతున్న అవకతవ కలు అధికారులు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహిళా సాధికారత రావాలంటే మహిళలు చైతన్యవంతులు కావాలి

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్న సుచరిత, సంధ్య**
**మంథని కమాన్ పూర్ పరిధిలో మండల సమాఖ్య సమావేశం**
**చట్టాలపై మహిళలు, చిన్నారులు అవగాహన పెంచుకోవాలని సూచన**



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ పరిధిలో మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. భేటీ బచావో భేటీ పడావో ముఖ్య ఉద్దేశం, లింగ వివక్షత, బృణ హత్యలు, బాల్య వివాహాలను అరికట్టడమేనని జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, ఫైనాన్షియల్ లిట్రసి సంధ్య వెల్లడించారు. హెల్ప్ లైన్ నంబర్స్ 181, 100, 1098, 14567, 155209 పోషక ఆహార విలువలు, పీసీ , పీఎన్'డీటీ, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, పోక్సో చట్టం 2012, డీవీ చట్టం 2005, సఖి సేవలు, ఆడపిల్లలు సమయస్ఫూర్తితో స్వయం సంరక్షణ విద్య నేర్చుకోవాలని , గవర్నమెట్ పథకాలు, పొదుపు , సేవలు ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఏపీఎం శైలజ శాంతి,సీసీ శ్రీనివాస్ మరియు జి ఎల్లమ్మ వీఓ ప్రెసిడెంట్స్, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధులను అధికారులు
# సక్రమంగా నిర్వహించాలి

**పెద్దపల్లి :** ప్రభుత్వ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని, కార్యాలయంలో సమయపాలన పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓ సి.హెచ్.మధుసూధన్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలని, తమ క్రింది స్థాయి సిబ్బందిని ప్రజావాణికిపంపడం గమనించడం జరిగిందని, ఇట్టి చర్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రజావాణికి హాజరు కానీ అధికారులపై చర్యలు తప్పవని సూచించారు. జిల్లాలోని ప్రతి శాఖ తమ అంతర్గత సమావేశాలు నిర్వహించుకోవాలని, ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజాసమస్యలపై అలసత్వం వహించవద్దని, కొంత మంది అధికారులు ప్రజలను తిప్పుకోవడంగమనించామని, ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని పరిష్కారం కాని పక్షంలో దానికి గల కారణాలు తెలియజేస్తూ సమాధానం అందించాలని, అనవసరంగా ప్రజలను తిప్పుకోవద్దని కలెక్టర్పేర్కొన్నారు. విధులకు ప్రభుత్వ సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో టీచర్లు, ఆసుపత్రిలో నర్సులు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిలు మొదలగు క్షేత్రసిబ్బంది సైతం సమయపాలన పాటించేలా అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే విధానాన్ని ప్రతి మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో చదివే కొంతమంది విద్యార్థులకు వివరిస్తూ సందర్శన చేయించడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లాకలెక్టరేట్ లో పనిచేసే విధానాన్ని గమనించిన తర్వాత విద్యార్థులతో కలెక్టర్ లేదా ఉన్నతాధికారి భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రతి బుధవారం జిల్లా అధికారులు జిల్లాలోని విద్యా సంస్థల్లో మధ్యాహ్నంభోజనం చేయాలని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో అధికారులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని, భోజన నాణ్యతపై నివేదిక అందించాలని అన్నారు.జిల్లా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తే క్షేత్ర స్థాయిలో భోజన నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన పసుల మల్లయ్యభూమి పంపిణీ నిమిత్తం తన కుమారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు తెలియకుండా భూమిని అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ముందు చేసిన రిజిస్ట్రేషన్ రద్దుచేసి ఎనిమిది ఎకరాలభూమిని తన పేరుపై వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో ప్రతి ఏడాది క్యాన్సర్ బారిన పడుతున్న 50 వేల మంది పిల్లలు

- ఆందోళనకరంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నివేదిక



**న్యూ ఢిల్లీ:** క్యాన్సర్.. ఈ పేరు వినగానే భయంతో వణికిపోతాం. ఈ క్యాన్సర్ మహమ్మారిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నివేదికలో ఆందోళనకర విషయాలు వెల్లడయ్యాయి. భారత్‌లో ప్రతి ఏడాది దాదాపు 50 వేల మంది పిల్లలు క్యాన్సర్ బారిన పడుతున్నారట. అంటే ఈ లెక్కన గంటకు ఆరుగురు, ప్రతి పది నిమిషాలకు ఒకరు చొప్పున క్యాన్సర్‌కు గురవుతున్నారు. క్యాన్సర్ బాధిత చిన్నారుల్లో కూడా 43.2 శాతం మంది బ్లడ్ క్యాన్సర్ బాధితులే కావడం గమనార్హం. భారత్‌లో క్యాన్సర్ బారిన పడిన పిల్లల్లో 70 శాతం మంది వివిధ కారణాలతో సరైన చికిత్స అందక చనిపోతుంటే.. అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాలో క్యాన్సర్ బాధిత పిల్లల్లో 80 శాతం బతుకుతున్నారు. డబ్ల్యూహెచ్‌వో నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న 0 నుంచి 21 ఏండ్ల వయసున్న పిల్లల్లో 20 శాతం మంది భారత్‌లోనే ఉన్నారు.అభివృద్ధి చెందిన దేశాల్లో 80 శాతం మంది పిల్లలు క్యాన్సర్‌ను జయిస్తుంటే.. మన దేశంలో ఆ సంఖ్య 30 శాతం కూడా దాటడం లేదు. పెద్దలతో పోలిస్తే క్యాన్సర్ మహమ్మారి నుంచి పిల్లలను కాపాడటం కొంత సులభమని వైద్య నిపుణులు చెబుతున్నా.. మన దేశంలో అందుకు తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సదుపాయాలు లేకపోవడం ఆందోళనకర అంశం. **పొగాకు సేవించడం వల్లే 33% మందికి..** పెద్దల విషయానికి వస్తే భారత్‌లో ప్రతి ఏడాది 13 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్(ఐసీఎంఆర్) నివేదిక ప్రకారం ప్రతి 5 ఏండ్లకు క్యాన్సర్ రోగుల సంఖ్య 12 శాతం పెరుగుతున్నది. ఎక్కువ శాతం మంది పొగాకు సేవనం కారణంగా క్యాన్సర్‌కు గురవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మన దేశంలో 33 శాతం మందికి పొగాకు వల్ల క్యాన్సర్ వస్తున్నదని డాక్టర్లు నిర్ధారిస్తున్నారు.ఆ తరువాత ఊబకాయం వల్ల 20% మంది, వైరస్ వల్ల 16% మంది, జెనెటిక్ (వంశ పారంపర్యం) వల్ల 15% మంది, పౌష్టికాహార లోపం వల్ల 5 శాతం మంది, శారీరక శ్రమ లోపం వల్ల 5 శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని డబ్ల్యూహెచ్‌వో నివేదిక పేర్కొన్నది. రొమ్ము క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్‌లు 50 ఏండ్ల లోపు వారికి చాలా సాధారణమైందని, క్యాన్సర్ పీడితుల్లో అత్యధిక శాతం మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయం క్యాన్సర్ వస్తుండగా.. పురుషులు నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులేనని పేర్కొన్నది.

**నిమిషానికి 17 మంది మరణం! :** డబ్ల్యూహెచ్‌వో నివేదిక ప్రకారం క్యాన్సర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 17 మంది చనిపోతున్నారు.భారత్‌లో ప్రతి 10 మంది క్యాన్సర్ రోగుల్లో ఏడుగురు మరణిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో క్యాన్సర్‌తో చనిపోయే వారి సంఖ్య ముగ్గురు లేదా నలుగురిగా ఉన్నది.ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో క్యాన్సర్ రోగుల మరణాల రేటు రెట్టింపుగా ఉన్నది.భారత్‌లో ప్రతి 2 వేల మంది క్యాన్సర్ రోగులకు ఒక వైద్యుడు ఉంటే, అమెరికాలో ప్రతి 100 మంది రోగులకు ఒక డాక్టర్ ఉన్నాడు. అంటే మన కంటే అమెరికాలో కాన్సర్ సంబంధిత వైద్యుల సంఖ్య 20 రెట్లు ఎక్కువ.ఒక అంచనా ప్రకారం 2025 నాటికి మన దేశంలో 15 లక్షల 70 వేల మంది క్యాన్సర్ రోగులుంటారు.

# మానవహక్కులను పరిరక్షించి ప్రజాపాలనతో మన్ననలు పొందాలి

- హౌస్ అఫ్ బిషప్స్ మీటింగ్ లో బిషప్.డాక్టర్. సి. హెచ్.విజయమోహన్ రావు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రనూతన రెండవ ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారనీ చేసిన యనముల రేవంతిరెడ్డి మానవహక్కులను పరిరక్షించి ప్రజాపాలనతో మన్ననలు పొందాలని ఆంగ్లికన్ క్లర్జీ ఎపిస్కోపల్ అఫ్ డయోసీస్,గ్లోబల్ చింఇఅంఇఓ కౌన్సిల్ అఫ్ బిషప్స్, నకా-చర్చి ఆర్చిబిషప్.డాక్టర్. సి. హెచ్.విజయమోహన్ రావు అన్నారు. హైదరాబాద్లో జరిగిన హౌస్ అఫ్ బిషప్స్ మీటింగ్ నకుముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రనూతన రెండవ ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారనీ చేసిన యనముల రేవంతిరెడ్డి గారికి, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కు, మంత్రులు తుమ్మల. నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క , మరియు తదితర మంత్రులకు, విజయం సాధించిన ఎంఎల్ఏ లకు ప్రతేకమైన అభినం దనలు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకుయిచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేర్చి నిరుద్యోగ, విద్య, వైద్య రెవెన్యూ వంటి వాటియందు ప్రత్యేకమయిన దృష్టిపెట్టి మానవహక్కులను పరిరక్షించి ప్రజా పాలనతో మన్ననలు పొందాలని,క్రిస్టియన్స్ మరియు పాస్టర్స్ ఎదుర్కొంటున్న సమస్యలనుండి తగిన సహాయము చేయాలని, క్రిస్టియన్స్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

# మాది వై.యస్ కుటుంబ పక్షం

- ఎమ్మెల్సీ గోవిందరెడ్డి




**బద్వేలు**ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే పి.ఎం కమలమ్మ ల మధ్య ఆసక్తికర సన్నివేశం ... బద్వేల్ నియోజకవర్గం కలసపాడు లోని చిత్తా మనోహర్ రెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు సింగల్ రెడ్డి లక్ష్మీకాంత రెడ్డి కుమారుడు గౌతమ్ కుమార్ రెడ్డి వివాహ రిసెప్షన్ లో ఆదివారం ఆసక్తికర సన్నివేశం జరిగింది.. ఎమ్మెల్సీ డి.సిగోవిందరెడ్డి స్థానిక మండల నాయకులతో కలిసి వధూవరులను ఆశీర్వదించి బయటకు రాగా, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ వచ్చి ఎమ్మెల్సీ డి.సి గోవింద రెడ్డిని పలకరించి వెళ్లారు. కొద్ది సేపటి తర్వాతఇరువురు భోజనం చేసి బయటకు రాగా స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కమలమ్మ మాట మంతి కలిపారు. ఇంతలో డి.సి గోవిందరెడ్డి అక్కడికి వచ్చి ఏమమ్మా... కమలమ్మ మా వాళ్ళ అందరితోమాట్లాడుతున్నావు పార్టీలోకి ఏమైనా తీసుకెళ్తావా... ఏంది అని అడిగారు. లేదు సార్ వీళ్లంతా పాత పరిచయస్తులే కదా అని అన్నారు. ఇంతలో గోవింద రెడ్డి కలగజేసుకొని ఎందుకమ్మా...! మీరు కూడామా పార్టీలోకి వచ్చేయ కూడదు అందరం కలిసి పని చేద్దాం అని కమలమ్మ ను అడగ్గా కమలమ్మ తనకు కాంగ్రెస్ పార్టీ అంటే ఇష్టమని, తనకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి గెలిపించిందని,అప్పటినుండి నేను పార్టీ మారకుండా పార్టీ కోసమే పని చేస్తున్నానని తెలిపారు. దీంతో గోవింద రెడ్డి కలగజేసుకొని మాకు కాంగ్రెస్ పార్టీలో 2004లో అవకాశం ఇచ్చింది వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారు,గెలిపించింది కూడా ఆయనే, మాకు పార్టీలతో పనిలేదు. మేము వై.యస్ కుటుంబ పక్షం, వారి కుటుంబము ఏ పక్క ఉంటే ఆ పక్కే ఉంటామని తేల్చి చెప్పారు. చాలా సంవత్సరాల తర్వాత గురు, శిష్యులమధ్య మాటా-మంతి కలవడంతో అక్కడ నవ్వుల వాతావరణ ఏర్పడింది.. కొసమెరుపు ఏంటంటే 2009 ఎన్నికలలో కమలమ్మ ను వై.యస్ రాజశేఖర్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి, పరిచయం చేసింది డి.సిగోవింద రెడ్డి, ఆయన ఎన్నికల భారం మొత్తం భుజాన వేసుకుని వేసుకొని కమలమ్మను గెలిపించారు.. 2011 పార్లమెంటు ఉప ఎన్నికల్లో కమలమ్మ కాంగ్రెస్ పార్టీ లో నిలిచిపోగా, డి.సి గోవింద రెడ్డివైయస్ కుటుంబము వెంట నిలిచి బద్వేలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతగా కొనసాగుతున్నారు.

# తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు సిపి బ్రౌన్

## - నేడు ఆయన వర్ధంతి

తొలి తెలుగు శబ్దకోశమును ఈయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్ ను పరిగణిస్తారు.ఉద్యోగ రీత్యా భారత దేశానికి వచ్చిన ఈ విదేశీయుడు తెలుగు వాక్యాన్ని ఆంగ్లం కబళిస్తున్న ఆ రోజుల్లోనే తెలుగు నేర్చుకున్నారు. కనుమరుగయ్యే స్థితిలో ఉన్న తెలుగుని పునః ప్రతిష్ట చేశాను అని ఆయనే చెప్పుకున్నాడు కూడా.మద్రాసులో ఉద్యోగం చేసే సమయంలో తెలుగు మాట్లాడటం తప్పని సరి అయ్యింది. నాడు తెలుగు నేర్చుకోవటానికి సరైన విధానాలు, పద్ధతులు లేనందున పండితుల వద్ద స్వయంగా తెలుగులో శిక్షణ పొందాడు.అంతేకాదు, తెలుగులో పాండిత్యాన్ని సంపాదించి, తెలుగు నిఘంటువుతో సహా అనేక రచనలు చేశాడు. ఆంధ్ర భాషోద్ధారకుడు అని గౌరవించబడిన మహానుభావుడు.బ్రౌన్ తెలుగు భాషాభిమానే కాకుండా మానవతావాది కూడా. తన సొంత ఆదాయంతో కడప, మచిలీపట్నం ప్రాంతాలలో పాఠశాలలను నిర్మించాడు. పండితులకు, విద్వాంసులకు జీత భత్యాలు కూడా తానే స్వయంగా చెల్లించే వాడు. ఆ కారణంగా అప్పుల పాలు కూడా అయ్యాడు. తర్వాత ఉద్యోగం కూడా పోగొట్టుకున్నాడు.వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలో అనువదించి ఖండాంతర వ్యాప్తి చేశాడు. నలచరిత్ర, ఆంధ్రమహాభారతం, శ్రీమద్ భాగవతం లను ప్రచురించాడు. అవే కాకుండా పలు గ్రంథాలకు తెలుగు మరియు ఆంగ్ల భాష లో ప్రచురణ భాగ్యం కల్పించాడు.వేమన, సుమతి శతకాలతో పాటుగా పల్నాటి యుద్ధం లాంటి చారిత్రిక కావ్యాలను నన్నయ్య, తిక్కన, గౌరన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజ భూషణుల కృతుల పరిష్కరణ - ప్రచురణల ముద్రింపచేసాడు.లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు కోర్సును కూడా ప్రారంభించాడు. కడపలో భవనం నిర్మించుకుని సాహితీ వ్యాసంగాన్ని ఏర్పాటు చేశాడు. విరివిగా దానధర్మాలు చేసేవాడు.తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వ్యాకరణ గ్రంథాలు రచించారు. "ఆంధ్ర గీర్వాణ ఛందము" అనే పుస్తకం తామే స్వయంగా రచించాడు. నాటి తెలుగు కవులు, సాహిత్య విమర్శకులు అందరి అభినందనలను , ప్రశంశలను అందుకున్నాడు . తెలుగు భాషకు ఇంత సేవ చేశాడు కనుకనే బ్రౌన్ విదేశీయుడు అయినా, ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్నాడు. ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో బ్రౌన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నారు.తెలుగు భాష గొప్పతనం తెలియాలి అంటే తెలుగు రచనలు చదవాలి, తెలుగు సంస్కృతి గురించి తెలియాలి. ఎందరో మహానుభావులు ఎంతో శోధించి, సాధించి మనకోసం ఎన్నో గ్రంధాలు, పురాణాలు, పుస్తకాలు, కావ్యాలు రచించారు మన తెలుగు వారి కోసం. అలాంటి మన తెలుగు నీ మనమే కాదనుకుని పరిస్థితి వచ్చింది. మన తెలుగుని మనమే కాపాడుకుందాం. రండి మనం అందరం ముందడుగు వేద్దాం...జై తెలుగు తల్లి! జీవిత విశేషాలు ..సి.పి.బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసు లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు.1820 ఆగష్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పనిచేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయ్యింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేకపోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఈ ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైనచోట్ల పనిచేసి, 1826 లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాసమేర్పరచుకొన్నాడు. అక్కడ ఒక బంగళా కొని, సొంత డబ్బుతో పండితులను నియమించి, అందులో తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించాడు. అయోధ్యాపురం కృష్ణారెడ్డి అనే ఆయన ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉండేవాడు కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజనవసతి కూడా కల్పించాడు. దానధర్మాలు




విరివిగా చేసేవాడు. వికలాంగులకు సాయం చేసేవాడు. నెలనెలా పండితులకిచ్చే జీతాలు, దానధర్మాలు, పుస్తక ప్రచురణ ఖర్చుల కారణంగా బ్రౌను ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. అప్పులు కూడా చేసాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా ఇండియా వచ్చాడు. బ్రౌను మానవతావాది. 1832-33లో వచ్చిన గుంటూరు కరువు లేదా డొక్కల కరువు లేదా నందన కరువు సమయంలో ప్రజలకు బ్రౌను చేసిన సేవలు ప్రశంసలందుకున్నాయి. ఆ సమయంలో కరువును కరువుగా కాక కొరతగా రాయాలని అధికారులు చెప్పినా, అలానే పేర్కొనడంతో వారి అసంతృప్తిని ఎదుర్కొన్నాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్ లో అవివాహితునిగానే మరణించాడు. ఈయనను కెన్సెల్ గ్రీన్ స్మశానంలో సమాధి చేశారు. బ్రౌన్ స్మృతి చిహ్నంగా, కడపలో ఆయన నివసించిన బంగళా స్థలంలో ప్రభుత్వము, ప్రజలు సంయుక్తంగా గ్రంథాలయాన్ని నిర్మించారు. వివిధ సంస్థలు, వ్యక్తులు గ్రంథాలను విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం ఇది భాషా,సాహిత్య పరిశోధనా కేంద్రంగా ద్రవిడ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పని చేస్తోంది.

# ప్రజలకు రుణపడి ఉంటా

## - ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తాము - ఎమ్మెల్యే విజయరమణారావు

**పెద్దపల్లి** నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. నూతనంగా ఎన్నికైన ఆయన అసెంబ్లీలో ప్రమాణస్వీకార అనంతరం తొలిసారిగా పెద్దపల్లికి వస్తున్న సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు గర్రెపల్లి గ్రామం నుండి బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపెడతానని పేర్కొన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను నియోజకవర్గంలోని ప్రజలకు అందే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా



ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే 2 గ్యారంటీలను అమలు చేశారన్నారు. 100 రోజుల్లో మిగతా 4 గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మాజీ చైర్మన్ ఎలువాక రాజయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐకమత్యంతో సామాజిక ఔన్నత్యాన్ని చాటాలి

## - కాపు కార్తీక మన సమారాధనలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం** ఐకమత్యంతో సామాజిక ఔన్నత్యాన్ని చాటాలని కాపు సామాజిక వర్గానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాతాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెం గ్రామంలోని బండారు నాగన్న గారి తోటలో ఆదివారం తాడేపల్లిగూడెం కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభాపరంగా కాపులు అత్యధికంగా ఉన్నప్పటికీ విద్యాపరంగా వెనుక పడటంతో ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోయామని సామాజిక వర్గస్వభావాన్ని వివరించారు. తరతరాలుగా కాపు సామాజిక వర్గం వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని ఉండటంతో ఇతర రంగాలలో అభివృద్ధి చెందకుండా దానికే పరిమితం అయిపోయింది అన్నారు. ఒకనాడుభూస్వాములుగా ఉన్న కాపు కుటుంబాలు ఆ తర్వాత సంతతి పెరగడంతో చిన్న, సన్నకారు రైతులుగా మిగిలిపోయారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ప్రభుత్వమే పిల్లల చదువులు ఖర్చు భరించడంవచ్చినప్పటి నుంచి కాపు సామాజిక వర్గంలోని పిల్లలు కూడా ఉన్నత చదువులు చదువుకుని వృద్ధిలోకి వెళుతున్నారన్నారు. వచ్చే తరాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం ఖాయమన్నారు.అయితే అంతర్గత పోరుకు వెళ్లకుండా కాపులంతా ఐక్యంగా ముందుకు సాగి సామాజిక వర్గం ఔన్నత్యాన్ని సమాజానికి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీలు, రాజకీయాలు పక్కన పెడితేమన సామాజిక వర్గం అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దీనికోసం మన సామాజిక వర్గం నుంచి నాయకులు ఏ పార్టీలో ఉన్న, ఎక్కడ ఉన్న మనవాళ్లు అభివృద్ధికి దోహదపడటంలో ముందుంటారని తాను భావిస్తున్నానన్నారు. కాబట్టి రాజకీయ వైరుధ్యాలనుపక్కనపెట్టి కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కాపు నాయకులంతా కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే మన సామాజిక వర్గం అభివృద్ధికి పాటుపడేవారిని మనం గుర్తించాలన్నారు.అనంతరం ఆయన కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. వనభోజనాలు ఏర్పాటు చేసిన తోట అంతా కలియతిరిగి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. భోజనాలు చేశారా? ఎలా ఉన్నాయి అంటూ అడిగితెలుసుకున్నారు. ఏ లోటు రాకుండా అందరికీ అన్ని సమృద్ధిగా అందించాలని నిర్వాహకులకు



సూచించారు. ఈ కార్తీక వన సమారాధనకు హాజరైన కాపు సోదర సోదరీమణులందరికీ పేరుపేరునాధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహించిన నిర్వహకులను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అభినందించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నలుమూలల నుంచి కాపు సోదర సోదరీమణులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో వేలాదిగా తరలివచ్చారు. పెద్ద ఎత్తున కాపు సామాజిక వర్గం తరలిరావడం, ఉదయంనుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఎంతో ఉల్లాసంగా, ఆహ్లాదకరంగా కోలాహల వాతావరణంలో కాపు కార్తీక వనసామారాధన విజయవంతంగా జరిగింది. ఇంకా ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులుఈలి నాని, పసల కనక సుందర రావు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితర ప్రముఖ నాయకులు కాపు కార్తీక వన సమారాధనలోపాల్గొని ప్రసంగించారు. కాపు సామాజిక వర్గం అభివృద్ధికి, అభ్యున్నతికి ఐక్యతను చాటారు. బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జ్ ఈతకోట తాతాజీ, నరిసే సోమేశ్వరరావు, కాపు సామాజిక వర్గం ప్రముఖులునంద్యాల కృష్ణమూర్తి, గుండుబోగుల నాగు, యగ్గిన నాగబాబు, కాపు సంఘం నాయకులు మాకా శ్రీనివాసరావు లు మాట్లాడారు. ఆకుల ధన శేఖర్, గార్లపాటి వీరకుమార్, పసల చంటి, మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, కాపు యువత నాయకులు మారిశెట్టి అజయ్ బాబు, కాపు నాడు జిల్లా నాయకులు చినిమిల్లి వెంకటరాయుడు, యూత్లీడర్ కొట్టు విశాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండు భోగుల వెంకటరమణ, విజయవాడ శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, దారపు రెడ్డిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నంచేసిన దంపతులు

**రాజన్న సిరిసిల్ల** 27 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన భూమిని రెవెన్యూ అధికారులు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని భార్యాభర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన జిల్లాలోచోటుచేసుకుంది. కోనరవుపెట కొండాపురం గ్రామానికి చెందిన మల్యాల నందం 15, సం,, లుగా జనశక్తి లో పనిచేసి, 27సం వయస్సులో పోలీసుల ముందు లొంగి పోగా, అప్పటి ప్రభుత్వం కొండాపురం శివారులో సర్వే నెంబర్ 116ం లో ఏకరం 20 గుంటలు 2013 లో అప్పటి ఇవ్వడం జరిగింది, గత 10 సం లుగా ఆ భూమిని తను సాగు చేసుకుంటూ జీవన సాగిస్తూ ఉన్నాడు,అయితే గత కొన్ని రోజుల క్రితం సర్వేయర్ కుమారు తనకు 50 వేలు ఇవ్వాలని లేదంటే ఇక్కడ భూమి లేదనీ రికార్డ్ రాస్తానని బెదిరిస్తున్నారని వాపోయాడు.నెల రోజుల తరువాత రెవెన్యూ ఎమ్మార్వో తో పాటు అటవీశాఖ అధికారులు వచ్చి ఇక్కడ నికు భూమి లేదని ఇక్కడ సాగు చేయవద్దని బెదిరించి జెసిబి తో పొలం కంచే వేసే ప్రయత్నం లో నా భూమి లోకిరావద్దటూ ఒక్కసారి నందం దంపతులు పద్మ ఇద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు వారిని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఎమ్మెల్యే ఆర్కే రాజీనామాతో తాడేపల్లిలో నేతల రాజీనామాలు

**మంగళగిరి** ఎమ్మెల్యే ఆర్కే రాజీనామాతో తాడేపల్లిలో పలువురు నేతలు రాజీనామాలు చేసారు.

తాడేపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షులు వేణుగోపాలస్వామిరెడ్డి, తాడేపల్లి రూరల్ మండల అధ్యక్షులు వివేకానందరెడ్డి, గుంటూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజ్, జిల్లా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్మేకా వెంకటరామిరెడ్డి, గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మేడ వెంకటేశ్వరరావు రాజీనామా, వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముదిగొండ ప్రకాశ్, తాడేపల్లి వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలసాని అనిల్, తాడేపల్లి వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల దాసులు రాజీనామాలు చేసారు.

# లింగారావు గూడెంలో రైతు సంఘం నేతల పర్యటన

**ఏలూరు:** మిచౌంగ్ తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టాల నమోదు 35% పైగా జరిగిన నష్టాలనే నమోదు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.

ఏలూరు రూరల్ మండలంలోని లింగారావు గూడెంలో తుఫాన్ వల్ల నేలకొరిగిన వరి పంట పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. మొలకలు వచ్చిన వరి కంకులతో నినాదాలు చేస్తూ రైతులు,కౌలు రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాన్ వలన అన్నదాతలకు అపార నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాలు నమోదుకు, తడిచిన పంట కొనుగోలుకు ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం తగదన్నారు. పంట ఏమేరకు నష్టం జరిగినా ఆ మేరకు నష్టం నమోదు చేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు

## చివరి దశకు చేరుకున్న
# కార్తీక మాసోత్సవాలు

**– ఆఖరి సోమవారం శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**

**విజయవాడ** పవిత్ర కార్తీక మాసోత్సవాలు చివరి దశకు, చివరి కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శైవ క్షేత్రాలు శివ నామస్మరణలతో మారుమోగాయి. గుడివాడ పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో తెల్లవారుజాము నుండే వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు దేవాలయాలకు చేరుకోగా, వేద పండితులు స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. పుణ్యస్నానాలు ఆచరించిన మహిళా భక్తులు దేవస్థాన ప్రాంగణంలో స్వామివారికి కార్తీక దీప పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు.

# భక్తులతో కిక్కిరిసి శ్రీశైలం మల్లన్న ఆలయం

**– ముక్కంటీశుని దర్శనానికి 5 గంటల సమయం**

**శ్రీశైలం** శ్రీశైలం కార్తీకమాసం చివరి కార్తీక సోమవారం పైగా ఈరోజుతో కార్తీకమాసం ముగుస్తుండటంతో ముక్కంటి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు వేలాదిగా క్షేత్రానికి తరలివచ్చారు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతుంది భక్తులు తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు అలానే ఆలయం ముందు భాగంలో గల గంగాధర మండపం వద్ద,ఆలయ ఉత్తర శివమాడవీధిలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి కార్తీక నోములు నోచుకుంటున్నారు కార్తీకమాసంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో భక్తులకు కంపార్ట్మెంట్స్ లో పాలు, బిస్కెట్లు, అల్పాహారం అందిస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు చివరి కార్తీక సోమవారం కావడంతో రద్దీ దృష్ట్యా భక్తులందరికి శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు అలానే నేటి సాయంత్రం కార్తీక మాసం చివరి కార్తీక సోమవారం పురస్కరించుకుని ప్రధానాలయం ఈశాన్య భాగంలో ఉన్న ఆలయ పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించనున్నారు కార్తీక మాసంతం రేపు తెల్లవారుజాము వరకు ఉండటంతో రేపు కూడా శ్రీశైలంలో భక్తుల రద్దీ వుండే అవకాశం కూడా ఉంది.

# దాచేపల్లిలో చిరువ్యాపారుల అరెస్టు

**పల్నాడు** పల్నాడు జిల్లా దాచేపల్లి కోట్ల బజారుకు వెళ్ళే దారికి ఇరువైపులా ఉన్న పూల, కాయల బండ్ల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని దాచేపల్లి మున్సిపల్ కమిషనర్, మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటల నుంచి ఇరువైపులా ఉన్న బండ్లను తొలగించారు వారిని చిరు వ్యాపారులు అడ్డుకున్నారు. తమ బండ్లను అక్రమంగా రాత్రి సమయంలో తమ వ్యాపారాల మొత్తాన్ని కాళీ చేయించారంటు దాచేపల్లి లో చిరు వ్యాపారులు ఆందోళనకు దిగారు. మా వ్యాపారాలు మొత్తం పోయాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని బ్రతుకులు మావి, అలాంటిది మా వ్యాపారాలు పోవడంతో మాకు ఆత్మహత్యలే దిక్కని వారు అంటున్నారు.

# అయ్యప్ప మాలతో వచ్చిన బాలికను
## అడ్డుకున్న స్కూలుయాజమాన్యం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బండ్లగూడ లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అతి ఉత్సాహం చూపించింది. అయ్యప్ప మాల వేసుకుంటే స్కూల్ లోకి నో ఎంట్రీ.. స్కూల్ డ్రేస్ ఉంటేనే స్కూల్ లోకి అనుమతి అంటూ యాజమాన్యం చిన్నారిని తోసేసింది. చిన్నారి గంట పాటు ఎండ లోనే నిలబడింది. తరువాత స్కూలు వాళ్లు చిన్నారి న తండ్రి సమాచారం ఇచ్చారు. దాంతో తండ్రి వచ్చి స్కూల్ యాజమాన్యాన్ని నిలదీసాడు. ఎందుకు రానివ్వరో చెప్పండి అంటూ ప్రశ్నించాడు. మొబైల్ ఫోన్ లో రికార్డ్ చేయడానికి ప్రయత్నిస్తే, అడ్డుకున్నారు. దాంతో అయన అందోళనకు దిగాడు.

# పార్టీ మార్పు వార్తలు అబద్ధం

**– మండలి ఛైర్మన్ గుత్తా**

**నల్గొండ** నేను పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతుంది. నేను పార్టీ మారడం లేదు. పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేసారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.
రాజ్యాంగబద్ధమైన శాసన మండలి ఛైర్మన్ పదవీలో ఉన్నా.. నాకు ఏ పార్టీతో సంబంధం లేదు. చట్టబద్ధంగా నా కర్తవ్యాన్ని నేను నిర్వహిస్తాను. మా సంపూర్ణ సహకారం ప్రభుత్వానికి ఉందని అన్నారు.ప్రభుత్వానికి అవసరం అయిన సలహాలు ,సూచనలు అందిస్తాం . కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా సాధ్య అసాధ్యలను బేరీజు వేసుకోవాలి . ఏమి అమలు చేయగలుగుతాం , ఏమి అమలు చేయలేము అనేది సరిగ్గా ఒక అంచనాకు రావాలి . ప్రజలకు వాస్తవ పరిస్థితి వివరించి పథకాలు అమలు చేయాలి. వాస్తవం చెబితే ప్రజలు తప్పకుండా అర్ధం చేసుకొంటారు. బి ఆర్ యస్ పార్టీ అధిష్టానం కూడా ఎందుకు ప్రజలు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చారు అనేది విశ్లేషన చేసుకొంటుందని అన్నారు.కేసీఆర్ పట్ల ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదు. ఆయన పట్ల ప్రజలకు ప్రేమ ,విశ్వాసం అలాగే ఉన్నాయి . కేసీఆర్ రావాలి – మా ఎమ్మెల్యే పోవాలి అనే విధంగా ప్రజలు ఓట్లు వేశారు అని నా అభిప్రాయం. కొన్ని స్థానాల్లో అభ్యర్ధులను మార్చితే మళ్ళీ బి ఆర్ యస్ పార్టీనే అధికారంలోకి వచ్చేది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారని అనుకోవడం లేదని అన్నారు.జీహెచ్ఎంసి పరిధిలో బి ఆర్ యస్ ఎమ్మెల్యేల ,కేటీఆర్ పని తీరుకు ఓట్లు పడ్డాయి. ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం . అధికారం అనేది ఎవ్వరికి శాశ్వతంగా ఉండదు. మంత్రులు చేస్తున్న కామెంట్స్ పేపర్ లలో చూసా . విమర్శలకు ,ప్రతి విమర్శలకు ఇప్పుడు సమయం కాదు. పెండింగ్ పనులను పూర్తి చేస్తూ , పక్క కార్యచరణతో వాళ్ళు పని చేసికుంటు వెళ్ళాలి. ఉమ్మడి నల్గొండ జిల్లాకు రెండు మంత్రి పదవులు రావడం సంతోషకరం . ఇద్దరు మంత్రులు కూడా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. జిల్లాలో ఇరిగేషన్ పనులు చాలా పెండింగ్ లో ఉన్నాయి. మంత్రి సమయం ఇస్తే త్వరలోనే రివ్యూ పెట్టాలని అడుగుతున్నా. రివ్యూలో నేను కూడా పాల్గొంటాను. జిల్లాలో రహదారుల అభివృద్ధి కి వెంకట్ రెడ్డి పని చేస్తారని నమ్మకం ఉంది. కేసీఆర్ రు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.

# రాజన్న ఆలయంలో బీజేపీ నిరసన

**రాజన్న సిరిసిల్ల** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల వసతి గదులపై జీఎస్టీ విధించడానికి నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో ఈవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, యాత్రికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాదాయ శాఖ విఫలమైందని ఆరోపించారు. వసతి గదుల్లో ఎలాంటి సౌకర్యాలు లేవని వాటిపై జిఎస్టి ఎలా విధిస్తారని ప్రశ్నించారు. వసతి గదుల కిరాయిని తగ్గించి జిఎస్టి విధించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయల కుంభకోణం జరిగిందని, వాటిపై విచారణ జరిపించాలని, అభివృద్ధి పేరిట రాజేశ్వర పురం ధర్మశాలలను కూల్చివేసి, వ్యర్థాలను గుడి చెరువులో నింపి ఇంజనీరింగ్ శాఖ అధికారులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. జీఎస్టీ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికైనా భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# యువకుడి దారుణ హత్య



**కర్నూలు** కర్నూలు జిల్లా కోడుమూరులో దారుణ హత్య జరిగింది. బోయ రవి అనే యువకుడి పై కత్తులతో దాడి చేసారు. మద్యం మత్తులో అగంతకులు రవి తో ఘర్షణ పడ్డారు. గమనించిన స్థానికులు వారికి సర్దిచెప్పారు. ఇంటికి వెళుతున్న రవిపై దుండగులు మరోసారి కత్తులతో దాడి చేసారు. దాంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## పశ్చిమ టికెట్ నాకు గానీ,
# నాగుల్ మీరాకు గానీ

**– బుద్దా వెంకన్న**

**విజయవాడ :** లోకేష్ పాదయాత్ర మూడు వేలు కిలోమీటర్ల అయిన సందర్భంగా కేక్ కట్ చేశాం. లోకేష్ పాదయాత్ర ను, చంద్రబాబు యాత్రలను అడ్డుకట్టవేయడంలో జగన్ సక్సెస్ అయ్యాడని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు.జగన్ అన్యాయం గా చంద్రబాబు, లోకేష్ పై కేసులు పెట్టాడు. భవిష్యత్ లో కనివిని ఎరుగని పాదయాత్ర చేశాడు. జగన్ పాదయాత్ర డబ్బు, లిక్కర్ మీద నడిచింది. లోకేష్ పాదయాత్ర లో పేదల యాత్రగా జరిగింది. పశ్చిమ నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలు చేశాం. పశ్చిమ నియోజకవర్గం లో పసుపురంగు జండా ఎగరవేస్తాం. పార్టీకి సుప్రీం చంద్రబాబు.. ఎవరు పడితే వాళ్ళటం విడ్డూరంగా ఉంది. పార్టీ లో ఇబ్బందులు వచ్చినప్పుడు ఎవరు పక్కన నిలబడతారో.. వాళ్ళకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తారు. విజయవాడ పశ్చిన నియోజకవర్గం బీసిలకు అయితే.. నాకు బుద్ద వెంకన్న కు ఇస్తారు.. ముస్లిం అయితే నాగుల్ మీరాకు ఇస్తారని అన్నారు.చంద్రబాబు నాయుడు ఎవరుకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తారో.. ఎదురు చూస్తాను. చంద్రబాబు నాయుడు మాటకు కట్టుబడి ఉంటాం. పార్టీ కోసం కష్టపడేవారికే ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తారు. విజయవాడ పశ్చిన ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి ఇచ్చిన పని చేస్తాం. జలిల్ ఖాన్ మాటలకు నేను స్పందించనని అన్నారు.

# సముద్రంలో మునిగిపోయిన యువజంట



**ఏలూరు** పశ్చిమగోదావరి జిల్లా జువ్వలపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు నవ దంపతులు లేలంగి లక్ష్మీనారాయణ, గాయత్రి సముద్రంలో మునిగిపోయారు. వారిద్దరికి నెల రోజుల క్రితం పెళ్లి అయింది. కార్తికమాసం సందర్భంగా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుంటామని ఇంటి దగ్గర చెప్పి వచ్చారు. ఇద్దరు చేతులకు చున్నీ కట్టుకుని అంతర్వేది బీచ్ సమీపంలో 500 మీటర్ల దూరంలో అందరూ చూస్తుండగానే సముద్రంలోకి యువజంట వెళ్లిపోయింది. సమీపంలో ఉన్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా వారి జాడ తెలియరాలేదు. ఒడ్డున వదిలిన ఫోన్ ఆధారంగా సఖినేటిపల్లి పోలీసులు పేరెంట్స్ కు ఇన్ఫార్మ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్** వ్యవసాయ శాఖ పై సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డా.బీఆర్.అంబెద్కర్ తెలంగాణా ×సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ధిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ రామ కృష్ణ రావు, సి.ఎం.ఓ కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు .

# వంద రోజుల్లో హమీలన్నీఅమలు

**గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వము ఏర్పడిన రెండు రోజుల్లోనే 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలను నెరవేర్చాం. రవాణా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించాం. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షలు ఉన్నటువంటి రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంపొందించాము అన్ని హాస్పిటల్లో అమలు అవుతుందని అన్నారు.
ఇచ్చిన అన్ని హామీలను వంద రోజుల్లో నెరవేరుస్తాం. కొంతమంది మాజీ మంత్రులు ఈ ప్రభుత్వాన్ని నడవనీయమంటున్నారు. రైతులకు పెట్టుబడి సహాయాన్ని గత ప్రభుత్వం ఏ మాదిరిగా ఇచ్చిందో అదే మాదిరిగా మేము ఇస్తాం. ఈ గజ్వేల్ నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన ఏనాడు ప్రజలను కలిసేవాడు కాదని అన్నారు.

# ఈ నెలాఖరులోగా రైతు బంధు నగదు

**జగిత్యాల** రైతుబంధుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ కీలక వాఖ్యలు చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. డిసెంబర్ చివరిలోగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు వేయనుందని తెలిపారు. కొంతమంది భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వందల ఎకరాల సాగు భూములు చూపుతూ రైతుబంధు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ధరణి లో పేరు ఉండి భూమి లేనివారి గురించి పునరాలోచించి, హామీ ఇచ్చిన విధంగా సాగు చేసే భూములకే ఎకరాకు బి ఆర్ ఎస్ ఇచ్చిన 5000 రూపాయలకు అదనంగా 2500 కలిపి రూ.7500 అందేలా చూస్తామని జీవన్ రెడ్డి వివరించారు..రైస్ మిల్లర్లు బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నపుడు దోచుకున్నారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైస్ మిల్లర్లను దోచుకోకుండా అడ్డుకుంటామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు...

# అక్రమ మైనింగ్ పై కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం

**– మాజీ మంత్రి సోమిరెడ్డి**

**నెల్లూరు** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరుగుతున్న సిలికా క్వాడ్జ్ స్టోన్ అక్రమ మైనింగ్ పై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే ఓబులాపురం ఐరన్ ఓర్ మధు కూడా మైనింగ్ స్కాంలను మించిన స్కాం నెల్లూరు జిల్లాలో జరుగుతుందన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి స్వగ్రామం పక్కనే కోట్లాది రూపాయల మైనింగ్ జరుగుతుంటే ఏం చేస్తు న్నారని ప్రశ్నించారు. చేతకాకపోతే పసుపు కుంకుమ చీర గాజులు పంపుతాను కట్టుకొని ఆడంగులు వాడినని ఒప్పుకోవాలంటే మంత్రి కాకాని పై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంటే నిద్రపోతున్నారా అంటూ ప్రశ్నించారు.

# ప్రజలకు అండగా వుంటా

**– ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఉట్నూర్** ఉట్నూర్ మండల కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్ విజయం సాధించిన సందర్భంగా కేబి కాంప్లెక్స్ నుండి వినాయక చౌక్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమాన నాయకులు కార్యకర్తలు ఆదివాసులు నృత్యతో సందడి చేశారు.ఉట్నూర్ మండల కేంద్రంలో ప్రధాన వీధిలో ఉన్న భారీ ర్యాలీ నిర్వహించారు .ర్యాలీలో భాగంగా తెలంగాణ తల్లి ,అంబేద్కర్, జగ్జీవన్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ 500 రూపాయలకే గ్యాస్ అందిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే మొదట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.తొందరలో ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్లో స్థాపిస్తామని పేర్కొన్నారు. .ఆరు గ్యారెంటీలను, మేనిఫెస్టోను పక్కగా అమలు చేస్తామని తెలిపారు.నాకు ఓటు వేసి నాపై ఆదరణ చూపిన ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటా అని .ప్రతి ఒక్క సమస్యలు తప్పకుండా తిరుస్తా అని హామీ ఇచ్చారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన
# ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**హైదరాబాద్** మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి సోమవారం మాజీ సీఎం కేసీఆర్ ను పరామర్శించారు. తరువాత మల్లారెడ్డి మట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని పరామర్శించేందుకు యశోద హాస్పిటల్ కు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి పరామర్శించడం జరిగింది. కేసీఆర్ గారి ఆరోగ్యపరిస్థితి గురించి ఆరా తీశారు. కోలుకుంటున్న విషయం తెలుసుకోవడం జరిగిందని అన్నారు. అదే సందర్భంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ మధుసూదన చారి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మోత్కుపల్లి, చల్మడ లక్ష్మి నరసింహారావు తదితరులు కూడా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వైసీపీకి మంగళగిరి ఎమ్మెల్యే
# ఆళ్ల రామకృష్ణా రెడ్డి రాజీనామా

**విజయవాడ** వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. నేడు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. కొద్దిసేపటి క్రితం శాసనసభా కార్యదర్శికి ఆళ్ల రాజీనామా లేఖ ఇచ్చారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని లేఖలో ఆళ్ల పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి నిధులు ఇవ్వడం లేదని అసంతృప్తితో ఆళ్ల ఉన్నారు. అలాగే రూ.1250 కోట్లు నిధులు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని కూడా ఆగ్రహంతో ఉన్నారు. తనను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆళ్ల రామకృష్ణా రెడ్డి భావిస్తున్నారు. ఈ కారణాలతోనే ఆళ్ల రాజీనామా చేశారని అనుచరులు చెబుతున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ నేతల మధ్య విభేదాలు ఇటీవలి కాలంలో తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల పోటాపోటీగా కార్యాలయాలు సైతం ఓపెన్ చేశారు. ఆళ్ల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా, మంగళగిరి తాడేపల్లి నగర అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి పార్టీ పేరుతో కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇప్పటికే మంగళగిరిలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యాలయం ఉండగా వేమారెడ్డి కార్యాలయం ఓపెన్ చేయడం హాట్ టాపిక్గా మారింది.
ఇక ఆ తరువాత కూడా విభేదాలను సమసిపోయేలా చేసేందుకు సీఎం జగన్ ఏమాత్రం ప్రయత్నించలేదు సరికదా.. ఆళ్లను దూరం పెడుతూ వచ్చారు. ఆ విభేదాలన్నీ పెరిగిపోయి చివరకు ఆయన రాజీనామా చేశారు.

# కాపులను, పవన్‌ను చంద్రబాబు ముంచుతాడు

**– పోసాని**

**విజయవాడ** కుండలు తయారుచేసే వాడు అమ్ముకోవాలని కానీ తన్న కూడదు. బీఆర్ఎస్కి కి వైసీపీ కి సంబంధం ఏంటని సినీ రచయిత పోసాని కృష్ణ మురళి ప్రశ్నించారు. జనసేన తెలంగాణలో పోటీ చేస్తే టీడీపీ ఎందుకు సపోర్ట్ చేయలేదు.ఆంధ్రప్రదేశ్లో పొత్తు ఉన్నారు కదా. చంద్రబాబు జైల్ లో ఉంటే పవన్ ధీమాగా టీడీపీకి సపోర్ట్ చేసాడు. టీడీపీ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ సపోర్ట్ చేసింది. కాపు సోదరులు గమనించగలరు చంద్రబాబు కాపులని,పవన్ కళ్యాణ్ ని ముంచుతాడు. ఆంధ్రప్రదేశ్ల్ కూడా చంద్రబాబు,కాంగ్రెస్ కలిసి పోటీ చేయొచ్చు కదా. చంద్రబాబుకి కాపు ఓట్లు కావాలి కానీ అధికారం మాత్రం కాపులకి ఇవ్వడు. తెలంగాణలో జనసేన గెలిస్తే ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ సీట్లు అడుగుతాడని చంద్రబాబు తెలంగాణలో జనసేనకి సపోర్ట్ చేయలేదు. చంద్రబాబుకి బుద్ధి ఉందా గతంలో 23 ఎమ్మెల్యేలని ఎందుకు కొన్నావు. జగన్ ఎవరి సపోర్ట్ అవసరం లేదు ప్రజలు అండగా ఉంటే చాలని అన్నారు.

## దేశ అత్యున్న న్యాయ స్థానం
# చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది

**– బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**

**విజయవాడ** దేశ అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు నిచ్చిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. 370 అధికరణను పార్లమెంట్ లో రద్దు చేయడం జరిగింది. ఈ రోజు దేశ అత్యున్నత న్యాయ స్థానం 370 అధికరణను రద్దు పరచడాన్ని సమర్థిస్తూ తీర్పు నిచ్చింది. ఈ రోజు చారిత్రాత్మక రోజుగా దేశ ప్రజలు భావించాలి. ద్వంద ప్రమాణాలకు బిజెపి వ్యతిరేకం ఒక దేశానికి ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిత్రాలు, రెండు జెండాలు వంటి వాటిని బిజెపి ఆది నుండి వ్యతిరేకిస్తున్న విషయం అందరికీ తెలుసు. జమ్మూ కాశ్మీర్ దేశం లో అంతర్భాగం కాదని భావించిన తరుణంలో 370 అధికరణ రద్దు చేయడం ద్వారా కాశ్మీర్ దేశ అంతర్భాగం అనే నమ్మకం కలిగింది. 370 అధికంణకు అభ్యంతరం తెలుపుతూ బిజెపి వ్యవస్థాపనకు మూల కారకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ వెళ్లినప్పుడు ఆయనను అరెస్టు ఆయన అనుమానస్పద రీతిలో మృతి చెందడం వంటి సంఘటనలు దేశ ప్రజలు మరువలేదు. నేడు సుప్రీం తీర్పు దేశ ప్రజలు పూర్తిగా స్వాగతిస్తున్నారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.


# హాస్టల్లో సౌకర్యాలు కల్పించండి

**– నిజాం కాలేజీలో విద్యార్థినులు తరగతులు బహిస్కరించి నిరసన**



**హైదరాఆద్** నిజాం కాలేజీవిద్యార్దులు సోమవారం నాడు తరుగతులు బహిష్కరించారు. నిజాం కాలేజ్ హాస్టల్ లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం.సమస్యల పరిష్కరించాలనని ప్రిన్సిపాల్ భీమా నాయక్ ని అడిగితే అసభ్య కరంగా మాట్లాడుతున్నారు. ప్రిన్సిపాల్ దగ్గరికి వెళ్లిన మమ్మల్ని పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ఒక్క బెడ్ పై ముగ్గురు విద్యార్థులు ఉండాలంటే ఎలా అంటూ ఆందోళనకు దిగారు. వెంటనే ప్రిన్సిపాల్ స్పందించి మా సమస్యలు పరిష్కారం చేయాలనిఅన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహస్వామిని
## దర్శించుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ఆశీర్వచనం అందజేసారు.ఆలయ అధికారులు ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారులతో కలసి మాట్లాడారు. ఆ తర్వాత మండలంలోని సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి సైదాపూర్ సొంత గ్రామంలో ప్రజలను కలసి ఆత్మీయంగా మాట్లాడారు. యాదగిరిగుట్ట కు చేరుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను,అభిమానులను కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# విద్యావ్యవస్థ, ఉద్యోగాలలో ఎవరిది పైచేయి.?

మండలానికో కేంద్రీయ విద్యాలయం పాఠశాల ఏర్పాటు చేస్తామని ప్రకటిచింది. విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలుగకుండా రూ.5 లక్షల గ్యారెంటీ కార్డులు ఇస్తామని తెలిపింది. విద్యార్థినులకు స్కూటీలు కూడా ఇస్తామని హామీ ఇచ్చింది.

### గతంలో ఉద్యోగాలు లేకనే..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని నిర్లక్ష్యం చేసింది. అంతేకాదు తామే ఎక్కువగా భర్తీ చేసినట్లు అహంకారంగా చెప్పడం నిరుద్యోగులను బాధించింది. వాస్తవంగా బీఆర్ఎస్ సర్కార్ పోలీస్ ఉద్యోగాల భర్తీకి మాత్రమే ఎక్కవ ప్రాధాన్యం ఇచ్చింది. గ్రూప్ ఉద్యోగాల భర్తీని నిర్లక్ష్యం చేసింది. ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నా రిక్రూట్ చేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేసినా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికనే భర్తీ చేసింది.

### గురుకులాల పెంపు..

ఇక బీఆర్ఎస్ సర్కార్ గురుకులాలను భారీగా పెంచింది. అయితే కులం, మతం ప్రాతిపదికన గురుకులాలు ఏర్పాటు చేయడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. మరోవైపు గురుకులాల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడ్డాయి. విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ విద్య, ఉద్యోగాలకు ఎలాంటి ప్రాధాన్యం ఇస్తుందన్న చర్చ జరుగుతోంది. మేనిఫెస్టో అమలు చేస్తే చాలా వరకు ఉద్యోగాలు భర్తీ అవుతాయని అంటున్నారు. ఇప్పటికే 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# కాశ్మీర్‌లో ఎన్నికలకు సుప్రీం ఆదేశాలు

తీసుకోవడంతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని పేర్కొన్నారు. అయితే జమ్మూ కాశ్మీర్ ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సుప్రీంకోర్టు తీర్పు, ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు జారీ చేయడంతో త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సులువు అయింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏ లను రద్దు చేస్తున్నట్లు 2019 ఆగస్టు 5 వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలోనే త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదాను కల్పిస్తామని వెల్లడించారు. అక్కడ ఎన్నికల నిర్వహించిన తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అయితే ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించిన ఆ రాష్ట్రంలోని పలు పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ క్రమంలోనే తాజాగా సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది.

# రైతుభరోసా విడుదలకు సీఎం గ్రీన్ సిగ్నల్

అని ఎదురుచూస్తున్న పెట్టుబడి సాయం నిధుల విడుదలపై కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు పంట పెట్టుబడి సాయం కింద చెల్లింపులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ట్రెజరీలో ఉన్న నిధులను విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.అయితే ఎన్నికల ప్రచారం సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు భరోసా పథకానికి ఇంకా విధివిధానాలు రూపొందించకపోవడంతో రైతులకు పంట పెట్టుబడి చెల్లింపు ఆలస్యం అవుతోంది. మరోవైపు రాష్ట్రంలోని పలు చోట్ల రైతులు యాసంగి పంట కోసం పొలం పనులు ప్రారంభించటంతో ఎప్పుడెప్పుడు ప్రభుత్వం పెట్టుబడి సాయం వేస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ట్రెజరీలో ఉన్న నిధులను రైతులకు విడుదల చేయాలని నిర్ణయించారు.అయితే రైతు భరోసా పథకంలో చెప్పినట్టుగా కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిన రైతు బంధు మాదిరిగానే పెట్టుబడి సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సీఎం ఆదేశాలతో త్వరలోనే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం డబ్బులు పడనున్నాయి. అయితే రైతుబంధు మాదిరిగానే ఎకరాకు 10 వేల చొప్పున వేస్తారా లేదా 15 వేల చొప్పున వేస్తారా అన్నది మాత్రం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే రైతు బంధు విడుదలపై డిసెంబర్ 9 వ తేదీ నుంచే ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు ఎక్కుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. డిసెంబర్ 9 తేదీనే రైతు భరోసా డబ్బులు అన్నదాతల అకౌంట్లలో వేస్తానని మాట ఇచ్చారని కానీ ఇప్పటికి కూడా పెట్టుబడి సాయంపై క్లారిటీ లేదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్ నేతలు ప్రభుత్వం ఏర్పడి వారం కూడా కాకముందే విమర్శలు చేస్తున్నారంటూ కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారనో రైతులు ఎదురు చూస్తున్నారనో కానీ మొత్తానికి పెట్టుబడి సాయం మీద ఓ నిర్ణయం తీసుకోవటంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విశాఖలో టైకూన్ జంక్షన్ చుట్టూ రాజకీయం

మనోహర్ ఆందోళనకు దిగారు. రోడ్డును మూసివేయడం వలన ప్రయాణికులు రెండు కిలోమీటర్లు దూరం ఎక్కువ ప్రయాణించాల్సి వస్తోందన్న నాదెండ్ల మనోహర్ వాస్తుదోషం ఉందని మూసేయడం అన్యాయమని ఆరోపించారు. వెంటనే రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.మరోవైపు నాదెండ్ల మనోహర్ అరెస్ట్ మీద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రజల కోసం విశాఖ టైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. టైకూన్ జంక్షన్ ను మూసి వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటే నిరసన తెలిపి, ఆ కూడలిని తెరవాలని కోరినందుకు నాదెండ్ల మనోహర్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రజలకున్న సమస్యలను తీర్చాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీసులు అధికారులు ఇందుకు భిన్నంగా స్థానిక ఎంపీ కోసం జంక్షన్ మూసివేయడం ఏమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైజాగ్ ఎంపీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు వాస్తు దోషం ఉందని రోడ్డు మూసివేయడం దారుణమన్న పవన్ కళ్యాణ్ ఈ విషయమై జనసేన ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.మరోవైపు నాదెండ్ల మనోహర్, జనసేన నేతలు, వీరమహిళల పట్ల పోలీసుల తీరును పవన్ కళ్యాణ్ తప్పుబట్టారు. పోలీసులు ప్రవర్తించిన తీరుని ఖండిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. నాదెండ్ల మనోహర్‌తో పాటు అరెస్ట్ చేసినవారిని వెంటనే విడుదల చేయాలన్న పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వం ఇదే ధోరణిలో వ్యవహరిస్తే విశాఖపట్నం బయలుదేరి వస్తానని ప్రజల తరఫున పోరాడతానని ప్రకటనలో హెచ్చరించారు. టైకూన్ కూడలి మూసివేత అంశం మీద జనసేన పార్టీ గత కొంతకాలంగా పోరాడుతోంది. పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్ర విశాఖలో జరిగిన సమయంలో స్థానికులు కొందరు ఈ అంశాన్ని జనసేన అధినేత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ సమస్యను పరిష్కరించాలంటూ పవన్ కళ్యాణ్ సైతం అధికారులను కోరారు. అయితే ఆ తర్వాత కూడా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవటంతో.. జనసేన మరోసారి ప్రత్యక్షపోరాటానికి సిద్ధమైంది.

# టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా

ఆమె తక్షణమే ఆమోదం తెలిపారు. టీఎస్‌పీఎస్సీ తదుపరి ఛైర్మన్, సభ్యుల నియామకంపై చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి గవర్నర్ తమిళిసై లేఖ రాశారు. దీంతో రేవంత్ రెడ్డితో భేటీలో ఏం జరిగిందన్న దానిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. 2021 మేలో టీఎస్పీఎస్సీ ఛైర్మన్‌గా జనార్దన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో టీఎస్పీఎస్సీ పలు ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటు చేసుకున్నాయి. అసలే బీఆర్ఎస్ సర్కార్ నీళ్ల నిధులు నియామకాల పేరుతో జనంలోకి వెళ్తున్న సమయంలో నియామకాల సంఖ్య తక్కువగా ఉండి నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు.

అలాంటి సమయంలో గ్రూప్ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో నిరుద్యోగుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇది ప్రభుత్వాన్ని తీవ్ర ఇరకాటంలోకి నెట్టింది. అప్పట్లోనే జనార్దన్ రెడ్డి రాజీనామా చేస్తారని అంతా భావించారు.టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, ప్రశ్నాపత్రాల లీకేజీల్ని ప్రభుత్వమే అంగీకరించి విచారణ చేయించాల్సిన పరిస్థితులు రావడంతో బీఆర్ఎస్ సర్కార్ ను విపక్షాలు ఓ రేంజ్ లో టార్గెట్ చేశాయి. చివరికి ఎన్నికల్ని కలిపి బీఆర్ఎస్ ప్రభుత్వం కొంప ముంచాయి కూడా. తాజా ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలో జనార్దన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తారని భావించినా ఆయన అలా చేయలేదు. ఇవాళ సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డితో టీఎస్పీఎస్సీ సమీక్షలో కూడా పాల్గొన్నా ఆయన అనంతరం రాజీనామా సమర్పించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీఎస్పీఎస్సీని సమూలంగా ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం అధికారుల్ని పిలిపించుకుని సమీక్ష నిర్వహించారు. రాబోయే రోజుల్లో చేపట్టే ఉద్యోగాల భర్తీపై చర్చించారు. అలాగే అక్రమాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై కూడా తగు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జనార్దన్ రెడ్డి రాజీనామా కూడా కోరారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కారు ఫోకస్

కాళేశ్వరం ప్రాజెక్టుపై దృష్టి సారించింది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని సుమారు లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ పదే పదే ఆరోపిస్తూ వచ్చారు. ప్రచారంలోనూ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. నేతల ఆరోపణలకు మేడిగడ్డ బ్యారేజీలో పిల్లరు కుంగిపోవటం కూడా తోడవటంతో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ మరింత గట్టిగా ప్రచారం జరిగింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటు కాగానే కాళేశ్వరం అవినీతిపై విచారణ చేపడతామని బాధ్యులెవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ చెప్పుకొచ్చారు. కాగా ఇప్పుడు కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కారు దృష్టి సారించింది.

ఈ మేరకు నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జలసౌధలో ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పెండింగ్, ఇతర ప్రాజెక్టుల పరిస్థితిపై ఆరా తీశారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ సందర్శనకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్ కుంగడం చాలా తీవ్రమైన అంశమన్నారు. మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన ఏజెన్సీని, అధికారులను పర్యటనలో తన వెంట ఉండేలా చూడాలన్నారు. ప్రాజెక్టుల గురించి మంత్రికి ఈఎన్‌సీ మురళీధర్‌రావు వివరించారు. వచ్చేవారం నుంచి ప్రతి ప్రాజెక్టుపై విడివిడిగా ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని ఉత్తమ్ తెలిపారు. మేడిగడ్డను ఎవరు నిర్మించినా జరిగిన ఘటనకు బాధ్యత వహించాల్సిందేనని తేల్చి చెప్పారు. ప్రాజెక్టు నిర్మించిన ఏజెన్సీ, అధికారులు జవాబుదారీలవుతారన్నారని అభిప్రాయపడ్డారు ఉత్తమ్.

మరోవైపు.. లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కింద నామమాత్రంగానే కొత్త ఆయకట్టు ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఒక్కో ఎకరా సాగుకు అవుతున్న ఖర్చు వివరాలు చెప్పాలని అధికారులను అడిగినట్టు తెలిపారు. మరోవైపు పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై పూర్తి వివరాలను సిద్ధం చేయాలని అధికారులను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా ప్రాజెక్టులు ఏవిధంగా నిర్మిస్తారు? నిధులు ఎలా సమీకరించారు? అని ప్రశ్నించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు థర్డ్ పార్టీ చెకింగ్ లేదా? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సీడబ్ల్యూసీ అనుమతి ఉందా? పాత ఆయకట్టును కూడా ఎందుకు కొత్త ఆయకట్టులో కలుపుతున్నారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు ఉత్తమ్.సమీక్షలో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగడంపై మంత్రికి అధికారులు వివరణ ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి రూ.4,600 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అందులోని ఒక పిల్లర్ 1.2 మీటర్లు కుంగడంతో మరో మూడు పిల్లర్లపై ఆ ప్రభావం పడిందన్నారు. ముందురోజు సాయంత్రం పిల్లర్ కుంగిన వెంటనే ప్రాజెక్టులో నీటిని తోడేశామని అప్పుడు పిల్లర్ కుంగడం తగ్గిందన్నారు. ఈ సమీక్షలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కారు గట్టిగానే ఫోకస్ చేసిందని తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయటకు తీసేందుకు రంగం సిద్ధం చేస్తోందని అతి త్వరలోనే అన్ని విషయాలు బయటకు తీసి భాద్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు గ్రౌండ్‌లోకి వెళ్లి మరీ వివరాలను పూర్తిగా సేకరించి అవినీతిని ఆధారాలతో బయటపెట్టేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పెషల్ ఆపరేషన్ చేపట్టినట్టు తెలుస్తోంది.

# యువ న్యాయవాదులకు అండగా లా నేస్తం

వీలుగా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం లాయర్లకు ఏ రకంగా తోడుగా నిలబడుతోందో, పేద వాడి పక్షాన వారు కూడా అలాగే ఔదార్యం చూపిస్తూ, వారికి మంచి చేయాలని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఆ విధంగా మసలుకోవాలని ప్రతి అడ్వొకేట్ సోదరుడిని, చెల్లెమ్మను ప్రభుత్వం తరపున అర్థిస్తున్నానని చెప్పారు జగన్.

### లా నేస్తం ఇలా..

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న జూనియర్ లాయర్లకు నెలకు రూ.5వేలు ప్రభుత్వం స్టైఫండ్ గా అందిస్తుంది. దీనికి వయో పరిమితి ఉంది. మూడేళ్లపాటు ఇలా స్టైఫండ్ అందిస్తారు. అంటే అర్హులైన జూనియర్ లాయర్లకు మూడేళ్లలో గరిష్టంగా 1.80 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా లా నేస్తం నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5వేలు స్టైఫండ్ విడుదల చేశారు. ఈ ఏడాది జులై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల కాల వ్యవధికి ఒక్కొక్కరికి రూ.30 వేలు సాయం అందించారు.

#### లాయర్లకోసం ఏమేం చేస్తున్నామంటే.?

రూ.100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని చెప్పారు సీఎం జగన్. అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో ఈ ట్రస్ట్ కార్యకలాపాలు నడుస్తాయని, లా సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ ఇద్దరూ ఇందులో సభ్యులుగా ఉంటారని చెప్పారు సీఎం జగన్. కొవిడ్ సమయంలో ఈ ట్రస్ట్ ద్వారా లాయర్లకు మేలు జరిగిందని, 643 మందికి కొవిడ్ టైమ్ లో.. రూ.52 లక్షల సాయం చేశామని వివరించారు. 7,733 మంది లాయర్లకు రూ.11.56 కోట్ల రుణాలు మంజూరు చేశామన్నారు. 14,848 మంది అడ్వొకేట్లకు మెడిక్లెయిమ్ పాలసీ ద్వారా రూ.11.41 కోట్లు చెల్లించామని చెప్పారు.లా నేస్తం లాంటి పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలులో లేకపోయినా సీఎం జగన్ గతంలో ఇచ్చిన హామీ మేరకు జూనియర్ లాయర్లకు అండగా నిలబడ్డారని చెబుతున్నారు వైసీపీ నేతలు. సమాజంలోని ప్రతి వర్గానికి తమ ప్రభుత్వ హయాంలో మంచి జరుగుతోందని వివరించారు. అన్ని వర్గాలకు అండగా నిలబడేందుకు సీఎం జగనన్ ఇలాంటి కార్యక్రమాలను రూపొందించారని, కరోనా కష్టకాలంలో కూడా ఎక్కడా ఆర్థిక సాయం విషయంలో వెనకడుగు వేయలేదని వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో మాత్రం వైసీపీ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయడం లేదని చెబుతున్నారు ఆ పార్టీ నేతలు.

# కేసీఆర్‌ను పరామర్శించిన చంద్రబాబు

కేసీఆర్ మామూలుగా నడవాలంటే ఆరువారాలు పడుతుందని డాక్టర్లు చెప్పినట్లు వివరించారు. జీవితంలో చిన్నచిన్న ఇబ్బందులు సహజమన్న టీడీపీ అధినేత కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలని కోరుకుంటున్నానని అన్నారు. త్వరలోనే కేసీఆర్ మామూలుగా నడుస్తారని చెప్పారు. మరోవైపు ఆస్పత్రిలో కోలుకుంటున్న కేసీఆర్‌ను చంద్రబాబుతో పాటు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సినీనటులు చిరంజీవి, ప్రకాష్‌రాజ్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎంపీ మాలోతు కవిత, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు పరామర్శించారు.

# పరీక్షలన్నీ రీషెడ్యూల్.?

పరీక్షలన్నీ రీ షెడ్యూల్ చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం. దీంతో.. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్లలోని పరీక్ష తేదీలను రద్దు చేసి కొత్త పరీక్షా తేదీలను త్వరలోనే ప్రకటించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలకు కూడా కొత్త పరీక్షా తేదీలను ప్రకటించనున్నట్టు సమాచారం. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా ఇప్పటివరకు నిర్ధారించకపోవటం గమనార్హం. బహుశా రెండు రోజుల తర్వాత నిర్వహించబోయే రివ్యూ తర్వాత ప్రకటించే అవకాశం ఉందేమో చూడాలి. మరోవైపు ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ టీఎస్పీఎస్సీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగాల భర్తీపై రెండు రోజుల్లో నిర్వహించే రివ్యూ మీటింగ్‌కు రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు టీఎస్పీఎస్సీ ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాలు, నోటిఫికేషన్ల వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీ ఛైర్మన్ బీ జనార్దన్ రెడ్డిని సీఎంఓ ఆదేశించినట్లు సమాచారం.

# కార్తీక మాసం సందర్భంగా కొలిమిగుండ్ల మండలం నేల బెలుం శైవ క్షేత్రంలో పోటెత్తిన భక్తులు



**బనగానపల్లె** కొలిమిగుండ్ల మండలం నేల బెలుం శైవ క్షేత్రంలో కార్తీకమాసం ను పురస్కరించుకొని స్వామి వారిని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ధర్మకర్త,ఆలయ చైర్మన్ లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమం లో వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్ మోహన్ రెడ్డి,మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ అంబటి గురివి రెడ్డి,ఆలయ ధర్మకర్త బాల వెంకట రెడ్డి,ఆలయ చైర్మన్ నాగ మల్లేష్ రెడ్డి, బందార్ల పల్లె గ్రామ సర్పంచ్ శివ రామిరెడ్డి,రామ చంద్రుడు, జయ రామిరెడ్డి,దేవేంద్ర రెడ్డి, రామంజనేయులు,ఇటిక్యాల చంద్ర శేఖర్ రెడ్డి,బాల స్వామి రెడ్డి,వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీ సాహు ఇంట్లో కొనసాగుతున్న నోట్ల లెక్కింపు..

### - రూ. 353.5 కోట్లు లభ్యం.. - మరింత పెరిగే అవకాశం

**భువనేశ్వర్** ఒక ఎంపీ ఇంట్లో నగదు, బంగారం తవ్వే కొద్దీ బయటకు వస్తున్నాయి. లెక్కించే కొద్దీ కట్టల కట్టల నగదు వెలుగులోకి వస్తూ అందరికి షాక్ ఇస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహుకు చెందిన జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్లో దాదాపు 9 స్థానాల్లో ఆదాయపు పన్ను అధికారులు దాడులు చేశారు. తమకు దొరికిన నోట్ల లెక్కింపు రాంచీలోని సాహు ఇంట్లో ఇంకా కొనసాగుతోంది. అయితే మిగిలిన అన్ని చోట్ల కౌంటింగ్ దాదాపు పూర్తయింది. ఇప్పటి వరకు రూ.353.5 కోట్ల నగదు దొరికింది. రాంచీ ఇంట్లో నోట్ల లెక్కింపు కొనసాగుతోంది కనుక ఈ నగదు సంఖ్య మరింత పెరగవచ్చు.స్థానిక బ్యాంకుల ప్రకారం స్టేట్ బ్యాంక్కు చెందిన 50 మందికి పైగా ఉద్యోగులు 25 కంటే ఎక్కువ యంత్రాలను ఉపయోగించి ఈ నోట్లను లెక్కించారు. కౌంటింగ్ సమయంలో యంత్రాలు రెండుసార్లు వేడెక్కాయి. అందువల్ల ఓట్ల లెక్కింపు నుంచి కొన్ని యాత్రలకు విశ్రాంతినిచ్చారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు సైతం ఆశ్చర్య పడే విధంగా భారీ నగదు బయటపడింది. అంతకు ముందు 2019లో కాన్పూర్లో నిర్వహించిన జీఎస్టీ రైడ్లో రూ.257 కోట్లు దొరికాయి.ఇప్పటి వరకూ ఆదాయపు పన్ను శాఖ ఈ రైడ్ కు సంబంధించి అధికారికంగా ప్రకటన చేయలేదు. నగదు లెక్కింపు పూర్తయిన తర్వాత ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే నగదు, నగలు, ఆస్తి సహా అన్ని పత్రాలను అంచనా వేసిన తర్వాత మాత్రమే భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను శాఖ తన అధికారిక ప్రకటన చేస్తుంది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత మాత్రమే నగదు, ఇతర రికవరీలకు సంబంధించి సంబంధిత వ్యక్తిని డిపార్ట్మెంట్ ప్రశ్నలు అడుగుతుంది.

# శబరిమల ఆలయం వద్ద అపశృతి..

## 11 ఏళ్ల బాలిక మృతి

**కేరళ** : కేరళ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల ఆలయం వద్ద అపశృతి చోటుచేసుకుంది. దర్శనం కోసం క్యూలైన్‌లో వేచివున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఓ 11 ఏళ్ల బాలిక ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు కోల్పోయింది. సుదీర్ఘ సమయం క్యూలైన్‌లో వేచి ఉన్న బాలిక ఒక్కసారిగా కుప్పకూలింది. వెంటనే అప్రమత్తమైన ఆలయ అధికారులు.. బాలికను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. బాలిక గత మూడేళ్లుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది.మరోవైపు శబరిమల ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. స్వామి వారి దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోంది. దీంతో కొండ మొత్తం అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోతోంది. క్యూలైన్లో ఎక్కువ సమయం నిరీక్షించలేక చాలా మంది యాత్రికులు క్యూ వ్యవస్థను అతిక్రమించి బారికేడ్‌లను దూకేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ కారణంగా పవిత్ర మెట్ల దగ్గర రద్దీ అధికంగా పెరుగుతోంది. రద్దీ ఎక్కువగా ఉండటంతో అధికారులు కూడా భక్తులను నిలువరించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు అక్కడ గందరగోళానికి కారణమవుతున్నాయి.ఇదిలా ఉండగా.. విపరీతమైన రద్దీ పెరుగుదలపై కేరళ మంత్రి రాధాకృష్ణన్, ట్రావెన్‌కోర్ బోర్డు అధ్యక్షుడు ప్రశాంత్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వర్చువల్ క్యూ బుకింగ్ పరిమితిని 10,000 తగ్గించారు. అంతేకాకుండా రోజువారీ గరిష్ఠ భక్తుల సంఖ్య పరిమితిని 90 వేల నుంచి 80 వేలకు కుదించారు. అదేవిధంగా భద్రతా చర్యలను పటిష్ఠం చేయడంలో భాగంగా సన్నిధానం వద్ద ప్రత్యేక రెస్క్యూ అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే వైద్య సేవలు అందజేయనున్నట్టు వెల్లడించారు.కాగా, రెండు నెలల పాటు సాగే దర్శనాల్లో భాగంగా శబరిమల అయ్యప్ప ఆలయం గత నెల 17వ తేదీ నుంచి తెరుచుకున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది మండల– మకరవిళక్కు వేడుకలు 17వ తేదీ నుంచే ప్రారంభమయ్యాయి. దీంతో మండల పూజల కోసం శబరిమల ఆలయాన్ని అధికారులు తెరిచి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. దీంతో అయ్యప్ప దర్శనం కోసం కేరళ నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు శబరిమల కొండకు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలో అక్కడ విపరీతమైన రద్దీ నెలకొంటోంది.

# ప్రగతే లక్ష్యం..ప్రజలతో మమేకం

నంద్యాల బేతంచర్లలోని శ్రీ మహాలక్ష్మి సమేత మద్దిలేటి నరసింహ స్వామి స్వామి ఆలయంలో ఈ నెల 21 నుంచి 23వరకు నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ను ఆహ్వానించారు. లక్ష మంది ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు ఆలయ ఛైర్మన్ రామచంద్రుడు, ఆలయ ఈవో పాండురంగారెడ్డి ఆహ్వానం పలికారు. అనంతరం దానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మద్దలేటి స్వామి ఆలయ అభివృద్ధి పనులపై మంత్రి బుగ్గన ఆరా తీశారు.క్రీడల్లో రాణించిన పాలిటెక్నిక్ విద్యార్థులకు మంత్రి ప్రశంసల జల్లుబేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ను కలిశారు. ఇటీవల నంద్యాల జిల్లాలో జరిగిన గేమ్స్ ఢ స్పోర్ట్స్ రీజనల్ మీట్ కార్యక్రమంలో పలు క్రీడల పోటీల్లో రాణించిన నేపథ్యంలో వారికి మంత్రి బుగ్గన శుభాభినందనలు వెల్లడించారు. చెస్, పరుగు పందెం, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శనతో మొదటి స్థానం కైవసం చేసుకున్న విద్యార్థులను మంత్రి బుగ్గన మెచ్చుకున్నారు. విద్యతో పాటు చదువులలో రాణించడం వల్ల మానసికంగా చిన్నారులు ధృఢంగా అవుతారన్నారు. చిన్నారులను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తోన్న ప్రిన్సిపల్ రాజేష్ ను కూడా మంత్రి ప్రశంసించారు.ఇస్రో సైంటిస్టు సేవలను కొనియాడిని మంత్రి బుగ్గనబేతంచెర్ల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ముల్లా మీరం సాహెబ్ , వాహిదా దంపతుల పెద్ద కొడుకు సలీం బాషాను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశంసించారు. డాక్టర్ సలీం బాషా ఇస్రోలో లీడ్ సైంటిస్టుగా కృషి చేయడం బేతంచెర్లకు గర్వకారణమని మంత్రి కొనియాడారు. ఇంట్లో పిల్లలందరినీ ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థలలో చదివించిన మీరం సాహెబ్ 'జెమ్ ఆఫ్ మెన్' అని మెచ్చుకున్నారు. అనంతరం బేతంచెర్ల పట్టణంలోని కొత్తపేటలో 'పాన్ షాప్' ఖాదర్ ఇంటకి వెళ్లి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆత్మీయంగా పలకరించారు. ఇటీవల గృహ ప్రవేశం సమయంలో మంత్రి బుగ్గన ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఆయన ప్రత్యేకంగా వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం గొల్ల రామాంజనేయులు ఇంటికి వెళ్లారు. ఎప్పటి నుంచో అనుబంధం ఉన్న రామాంజనేయులుకు శాలువాను కప్పి మంత్రి బుగ్గన స్వయంగా సత్కరించారు. ఆ తర్వాత అదే ప్రాంతంలోని మెకానిక్ శ్రీనివాసులు ఇంటికి వెళ్లి మంత్రి బుగ్గన ఆత్మీయంగా కలుసుకున్నారు. అదే ఏరియాలోని నవ దంపతులు ఖలీల్, రజియాలను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆశీర్వదించారు. మంత్రి రాకతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆ తర్వాత గుండా జయచంద్ర ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు.స్థానిక నాయకులతో అక్కడ సమావేశమయ్యారు. బీ.పి శేషారెడ్డి సీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బేతంచెర్ల పట్టణంలోని బీ.పి శేషారెడ్డి సీ.హెచ్.సీ(ఆరోగ్య కేంద్రం)ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలింతల వార్డుకు వెళ్లి వైద్యసేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడారు. వైద్యానికి ఇబ్బంది లేకుండా అవసరమైన పనిముట్లు, వసతులపై ఆరా తీశారు. సిబ్బంది కొరతపైనా అడిగి తెలుసుకున్నారు.

డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి కార్పొరేట్ కు ధీటుగా చికిత్స అందించాలని ఆదేశించారు. సిబ్బంది, పనిముట్ల కొరత ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోగులకు సంబంధించిన బెడ్ షీట్లు సహా ఉతకడానికి వీలుగా వాషింగ్ మెషిన్ ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. రూ.2.5 కోట్లతో తీర్చిదిద్దుతున్న బిలసర్గం గుహల నిర్మాణ పనుల పరిశీలన బేతంచెర్లలోని కనుమకింద కొట్టాలలో ఉన్న బిల్లసర్గం గుహల సమీపంలో వేగంగా సాగుతున్న అభివృద్ధి పనులను ఆర్థిక శాఖ బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. రూ.2.5 కోట్లతో తీర్చిదిద్దుతున్న పర్యాటక అభివృద్ధి పనులు, రహదారి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జనవరి నెలాఖరు కల్లా ప్రారంభోత్సవం నేపథ్యంలో పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గుహల సమీపంలో ఏర్పాటవుతున్న రెస్టారెంట్ పనులను పరిశీలించారు. ఇప్పటికే గుహలను సందర్శించే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పర్యాటక కేంద్రానికి అవసరమైన సదుపాయాలను సమకూర్చనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు సమావేశమయ్యారు. మంత్రి బుగ్గన 'లయన్స్ క్లబ్' మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అధ్యక్ష, కార్యదర్శులు కల్కి సతీష్, రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు మురళీ కృష్ణ సహా సభ్యులంతా మంత్రి బుగ్గనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ పూలమాలలతో సత్కరించారు. అలాగే భవానీ మాలధారులు ఆర్థిక మంత్రి బుగ్గనను కలిశారు. త్వరలో విజయవాడ కనకదుర్గ అమ్మవారి క్షేత్రానికి బయలుదేరుతున్న నేపథ్యంలో వారు మంత్రిని కలిశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీపీ నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, మండల వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాయ్ నాన్న మనసుకు హత్తుకునేలా ఉంది

## - నానికి అభినందనలు తెలిపిన పుష్ప



నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసల వర్షం కురిపించారు. మధురమైన చిత్రమని, మనసుకు హత్తుకుందని ఆయన కొనియాడారు. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా శౌర్యువ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాన్ని ఆయన వీక్షించారు. ఈ మేరకు చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ సినిమాకు రివ్యూ ఇచ్చారు. 'సోదరుడు నాని నటన అద్భుతం. ఆక్షణీయమైన స్క్రిప్టు వెలుగులోకి తెచ్చినందుకు టీమ్ మీద మరింత రెస్పెక్ట్ పెరిగింది. మృణాల్ నటన మనసుకు హత్తుకుంది. ఆ పాత్ర ఆమెకు లాగే బ్యూటిఫుల్‌గా ఉంది. మై డార్లింగ బేబీ కియారా.. నీ క్యూట్‌నెస్‌తో మనసుల్ని కరిగించేశావు. ఇక చాలు స్కూల్‌కి వెళ్లిపో. మిగిలిన ఆర్టిస్టులు కూడా ఎక్కడా పేరు పెట్టడానికి లేకుండా తమ ప్రతిభను చూపించారు. సాంకేతిక నిపుణుల అద్భుతమైన పని తెరపై కనిపిస్తోంది. ముఖ్యంగా కెమెరామెన సాను జాన వర్గీస్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ గొప్ప టెక్నీషియన్స అని నిరూపించుకున్నారు. ఇక దర్శకుడు శౌర్యువ్ తొలి చిత్రంతోనే అందరినీ ఆకట్టుకున్నారు. ఎన్నో హృదయాలను హత్తుకునేలా, కంట తడి పెట్టేలా సన్నివేశాలను క్రియేట్ చేశారు. సీన్స్ ప్రజంటేషన్ చాలా బావుంది. ప్రతి సన్నివేశాన్ని చాలా మెచూర్డ్‌గా చిత్రీకరించారు, అద్భుతమైన స్క్రిప్టు ఎంకరేజ్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాతలకు అభినందనలు. 'హాయ్ నాన్న' చిత్రం తండ్రులనే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడి హృదయాన్ని హత్తుకుంటుంది' అని అల్లు అర్జున్ ట్వీట్‌లో పేర్కొన్నారు. బన్నీ చేసిన ట్వీట్‌కు నాని స్పందించారు. 'అర్హా తండ్రి ఆమోదించారు. మంచి సినిమా కోసం మీరు ఎప్పుడూ నిలబడతారు. థ్యాంక్యూ సో మచ్ బన్నీ' అని ట్వీట్‌కు రిప్లై ఇచ్చారు నాని.




# తుది దశకు గుంటూరు కారం షూటింగ్



మహేష్ బాబు, శ్రీలీల జంటగా నటిస్తున్న 'గుంటూరు కారం' సినిమా తుది దశకు చేరుకుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 25లోపు మొత్తం పూర్తవుతుందని యూనిట్ సభ్యుల టాక్. కేరళకి వెళ్లి తీయాల్సిన పాటని హైదరాబాదులో తీసేసారు అని తెలిసింది. కేరళలో వరదలు, లైటింగ్ కూడా అనుకున్నవిధంగా లేకపోవటంతో ఆ పాటని హైదరాబాదులో పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. ఇది మాంటేజ్ పాట అని, ఇది ఇక్కడ హైదరాబాదులో పూర్తి చేసారని తెలిసింది. ఇక మిగతా పాటలని కూడా హైదరాబాదులోనే తీయనున్నట్టుగా కూడా తెలిసింది. ఒకటి శ్రీలీల, మహేష్ బాబు ల మీద ఉంటుందని, ఈ పాట కోసం ఒక ప్రత్యేక సెట్ కూడా తయారయిందని తెలిసింది. ఈ సినిమాలో మహేష్ బాబు పాత్ర పేరు రమణ అని కూడా ఒక చిన్న లీక్ బయటకి వచ్చింది. అలాగే ఇంకో మాస్ పాట కూడా ఉండబోతోందని, ఇది కూడా హైదరాబాదులో తీస్తారు అని తెలిసింది. ఇక మహేష్ బాబు, ప్రకాష్ రాజ్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా వుంటాయని అంటున్నారు. వాళ్ళిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ చాలా ఇంటెన్సిటీ తో వుంటాయని తెలుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాకి డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు అని కూడా తెలుస్తోంది. అన్నీ ఈ నెల 25లోగా పూర్తి చేసెయ్యాలన్న దృఢ సంకల్పంతో మొత్తం యూనిట్ వున్నారని తెలుస్తోంది. జనవరి 5 నుండి ప్రచారాలు కూడా మొదలుపెడతారని తెలుస్తోంది. ఈ సినిమా హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది.

# పిండం సినిమాకు సర్టిఫికెట్




ఒకరికి ఒకరు ఫేమ్ శ్రీరామ్ నటిస్తున్న తాజా చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. కుశీ రవి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సాయికిరణ్ దైదా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక సాయికిరణ్‌కు ఇదే మొదటి మూవీ. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్, ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ మూవీకి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ సినిమాను గర్భిణీ స్త్రీలు చూడవద్దని సెన్సార్ బోర్డు హెచ్చరిక జారీచేసినట్లు తెలిపింది.

# డెవిల్ ఫస్ట్ లుక్ విడుదల

నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తుండగా.. స్పై థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన కల్యాణ్‌రామ్, మాళవిక నాయర్, ఎల్నాజ్ నొరౌజీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లతో పాటు డెవిల్ టీజర్.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే ఈ మూవీ నుంచి కొన్నాళ్లుగా ఎలాంటి అప్‌డేట్స్ రాలేదు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త న్యూస్ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం నయా అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ మూవీ ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను డిసెంబర్ 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇక ఈ సినిమాను డిసెంబర్ 29న పాన్ ఇండియా లెవల్లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్‌రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో చాలా బాగున్నాడు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.




# నాసామి రంగా నుంచి పాట విడుదల




సంక్రాంతికి 'నా సామిరంగా' చిత్రంతో సందడి చేయబోతున్నారు నాగార్జున. విజయ్ బిన్నీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆషికా రంగనాథ్ కథానాయిక. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఆదివారం 'నా సామిరంగ' నుంచి 'ఎత్తుకెళ్లిపోవాలనిపిస్తుందే... రమణి ముద్దుల గుమ్మ నందనా' అంటూ సాగే తొలి గీతాన్ని చిత్రబృందం విడుదల చేసింది. చంద్రబోస్ సాహిత్యానికి ఎంఎం కీరవాణి స్వరాలు సమకూర్చారు. రామ్ మిరియాల ఆలపించారు. ప్రసన్నకుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, మాటలు అందిస్తున్నారు.

# ఈ వారం చిన్న చిత్రాల హవా

## థియేటర్లలోకి వస్తున్న పలు సినిమాలు




ఈ ఏడాది చివరికి చేరుకుంది. నెలాఖరులో పెద్ద 'సలార్' 'డంకీ' లాంటి చిత్రాల హవా ఉండడంతో చిన్న చిత్రాలు అన్ని ఈ వారం విడుదలకు వరుస కట్టాయి. ఈ వారం థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమాల్లో జోరుగా హుషారుగా... ఒకటి. విరాజ్ అశ్విన్ హీరోగా అను ప్రసాద్ తెరకెక్కిస్తున్న చిత్రం 'జోరుగా హుషారుగా'. అను ప్రసాద్ దర్శకత్వంలో నిరీష్ తిరువిధుల నిర్మించారు. పూజిత పొన్నాడ కథానాయిక. 'బేబీ'తో పాపులర్ అయిన విరాజ్ నటిస్తున్న చిత్రమిది. పోస్టర్స్, ట్రైలర్స్ మెప్పించేలా ఉన్నాయి. ఈ నెల 15న విడుదల కానున్న ఈ చిత్రం చక్కని విజయం అందుకుంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పిండం' చిత్రంతో ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు హీరో శ్రీరామ్. సాయికిరణ్ దైదా తెరకెక్కించిన ఈ చిత్రానకి యశ్వంత్ దగ్గుమాటి నిర్మాత. ఈ నెల 15న థియేటర్లలోకి వస్తోంది.. 'మరణం అనేది నిజంగానే అంతమా? మరణించిన తర్వాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా? కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా? ఆ ఆత్మలు నిజంగానే మనకు హాని చేయగలవా? అన్న అంశాలతో సస్పెన్స థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతోంది. ఈశ్వరీరావు, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారర్ 'కలశ'..భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో కొండా రాంబాబు తెరకెక్కించిన చిత్రం 'కలశ'. రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. అన్ని డిసెంబరు 15న థియేటర్లలోకి రానుంది. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. తికమక తాండ ..కవలలు హరికృష్ణ, రామకృష్ణ కథానాయకులుగా నటించిన చిత్రం 'తికమక తాండ'. యాని, రేఖ నిరోష కథానాయికలు. వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాత. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. 'ఒక ఊరి నేపథ్యంలో సాగే కథ ఇది. తికమక తాండా అని ఆ ఊరిని ఎందుకన్నారనేది తెరపైనే చూడాలి' చిత్ర బృందం చెబుతోంది. క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'చే'. లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బి.ఆర్ సభావత నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ 15న ఈ చిత్రం విడుదల కానుంది



# తెలంగాణ ప్రభుత్వంలోకి ప్రొఫెసర్ 'కోదండరాముడు'





**- కేబినెట్ హోదాతో చీఫ్ అడ్వైజర్'గా నియమించనున్న సీఎం**
**- టీజేఏసీ ఉద్యమ నాయకుడిని ఎంచుకోనున్న రేవంత్ రెడ్డి**
**- ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడి బాధ్యతలకు అవకాశం**
**- నీళ్లు, నిధులు, నియామకాలపై టీజేఎస్ అధినేత సలహాలు**

(తేజవ్యాస్ బెస్త - ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)

తెలంగాణ జనసమితి ప్రెసిడెంట్, టీజేఏసీ ఛైర్మన్ ప్రొ.కోదండరామ్ తెలంగాణ ప్రభుత్వంలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. ఈ క్రమంలోనే ఆయన్ను సీఎం ప్రధాన సలహాదారుడిగా నియమించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే చీఫ్ అడ్వైసర్ టూ తెలంగాణ గవర్నమెంట్ పేరిట ఆయన నియామకం ఖరారు చేసి కేబినెట్ హోదా కల్పించే అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం.



### సకల జనులను నిలబెట్టిన జేఏసీ..

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సమయంలో తెలంగాణ జేఏసీ ఛైర్మన్'గా బాధ్యతలు చేపట్టిన కోదండరామ్ ఆ దిశగా పల్లె, పట్టణం, చిన్నా పెద్దా ముసలి ముతకా, ఆడ మగ అన్న తేడా లేకుండా సకల జనులతో కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి విజయతీరాలకు చేర్చారు. 2009, డిసెంబర్ 24న ఏర్పడిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సకల జనుల సమ్మె, రైల్ రోక్, సడక్ బంద్, మిలియన్ మార్చ్, సాగర హారం, వంటా వార్పు తదితర నిరసన కార్యక్రమాలతో ఆనాటి తెలంగాణ సమాజాన్ని ఏకం చేయడంలో సఫలమైంది. దీనికి ఆచార్య కొదం దరామ్ నేతృత్వం వహించారు. మరోవైపు ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్'గా సుదీర్ఘ అనుభవం గడించిన కోదండరామ్, టీజేఏసీతో రాష్ట్ర సాధించాక, తెలంగాణ జనసమితి పేరుతో 2018లో రాజకీయ అరంగేట్రం చేశారు.

### కోదండరామ్ కోసం కదిలిన టీపీసీసీ చీఫ్..

ఇదే సమయంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు కాంగ్రెస్ పార్టీ, టీజేఎస్ పార్టీతో పొత్తు కుదుర్చుకుంది. ఈ విషయంలో అప్పటి టీపీసీసీ చీఫ్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా ఆయనే స్వయంగా కోదండరామ్'ను పొత్తులో భాగం చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయానికి రేవంత్ రెడ్డి తరలివెళ్లారు. ఎన్నికల ముందే అనుకున్నట్లుగానే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దించగలిగారు. దీంతో తెలంగాణలో తొలిసారిగా కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది.

### ఎన్నికల ముందే మైత్రి..

ఎన్నికల సంఘం ఎన్నికల నగారా మోగించిన తర్వాత కోదండరామ్‌తో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి పలుమార్లు కలుస్తూ వచ్చారు. కాంగ్రెస్‌తో టీజేఎస్ పొత్తు పెట్టుకునేలా చొరవ తీసుకున్నారు.
మరోవైపు ప్రస్తుత ఎన్నికల్లో టీజేఎస్ పోటీ చేయట్లేదంటూ కోదండరామ్ ప్రకటించడంతో టీజేఎస్ పార్టీకి పొత్తులో టిక్కెట్లు, సీట్లు కేటాయించలేదు. ఫలితంగా రెండు పార్టీల మధ్య మైత్రీ బంధం మాత్రం కొనసాగింది.

### కాంగ్రెస్ పార్టీకే మన మద్దతు..

ఈసారి ఎలాగైనా కేసీఆర్ సర్కారును అధికారంలో నుంచి దించేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ఎన్నికల ముందే కోదండరామ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జనసమితి క్యాడర్, నేతలు, టీజేఏసీ శ్రేణులు, ఉద్యమకారులు, మహిళలు, నిరుద్యోగులు, యువత, మేధావులు, విశ్రాంత ఉద్యోగులు అంతా కాంగ్రెస్ పక్షాన పనిచేయాలని ఆయన సూచించారు. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ చాలా చోట్ల అధికార బీఆర్ఎస్ పార్టీని, డబ్బు రాజకీయాలను చిత్తు చేయగలిగింది.

### దూరం పెట్టిన కేసీఆర్..

ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత కోదండరామ్‌ను అప్పటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్ దూరం పెట్టారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారాన్ని అనుభవించారు. ఈ క్రమంలోనే ఉద్యమ ప్రముఖుల్లో ఒకరిగా ఉన్న కోదండరామ్ సహా మరికొందరు ఉద్యమ నాయకులపై కేసీఆర్ నిర్లక్ష్య వైఖరిని అవలంభించారన్న విమర్శ తెలంగాణ సమాజంలో బలంగా నాటుకుపోయింది.మరోవైపు తెలంగాణ ఉద్యమ ఆంక్షలు నేరవేరలేదన్న ఆందోళనతో టీజేఎస్ పార్టీని కోదండరామ్ స్థాపించారు. ఈ నేపథ్యంలోనే 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ, వామపక్షాల కూటమిలో చేరి ఎన్నికల్లో పోటీ చేసినా ఫలితం రాలేదు.

### కేసీఆర్'ను దించేందుకు కాంగ్రెస్'కు మద్ధతు..

2023 ఎన్నికలకు వచ్చే సరికి కాంగ్రెస్ పార్టీకి ఆయన మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగానే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేశారు.

### ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ విజయం..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా కోదండరామ్ , హరగోపాల్ లాంటి బలమైన ఉద్యమ నాయకత్వం సలహాలు, సూచనలతో ప్రజా పరిపాలన సాగిస్తామని రేవంత్‌రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారు. ఫలితంగా డిసెంబర్ 3న వెలువడిన ఉత్కంఠ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా అధికారంలోకి వచ్చింది. దీంతో టీపీసీసీ రథసారథిగా పార్టీని గట్టెక్కించిన రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు.

### తొలి నుంచి సన్నిహిత సంబంధాలు..

ఇక తొలి నుంచి కోదండరామ్, రేవంత్ రెడ్డి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో ఆయన్ను పాలనలో భాగం చేయాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రొఫెసర్ కోదండరామ్'ను తెలంగాణ ప్రభుత్వంలోకి తీసుకోనున్నారు.

## లోక్ సభ సభ్యత్వానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజీనామా



**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్):** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన గత 2019 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన నల్గొండ నుంచి గెలిచి మంత్రి పదవిని చేపట్టారు. ఈ క్రమంలో ఆయన తన ఎంపీ పదవికి రాజీనామా సమర్పించారు. ఈ రోజు కోమటిరెడ్డి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీకి చేరుకున్నాక లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పిం చారు.సాయంత్రం 5.30గంట లకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర అధికారులు కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సాయం అందించాలని చెప్పారు. హైదరాబాద్ - విజయవాడ రహదారిని ఆరు లైన్లకు విస్తరించే చర్యలు చేపట్టాలని నితిన్ గడ్కరీని కోరారు. అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రహదారులపై పలు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. 14 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని కోరినట్లు తెలిపారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి వీలైనంత ఎక్కువగా నిధులు సాధిస్తానని తెలిపారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో చాలా రహదారులు దెబ్బతిన్నాయని, మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించానని వెల్లడించారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్...



**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్):** యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీమ్ ఆర్మీ అధినేత ఆజాద్ పరామర్శించారు. ఆ తర్వాత మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిసి.. ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని, ప్రజా సమస్యలపై మాట్లాడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన మళ్లీ ప్రజల్లో తిరగాలన్నారు. కేసీఆర్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించిన ఫొటోలను బీఆర్ఎస్ పార్టీ అధికారిక ఎక్స్ హ్యాండిల్ ద్వారా ట్వీట్ చేసింది. అంతకుముందు కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వీ హన్మంతరావు తదితరులు కలిశారు.

# సంక్షేమం, అభివృద్ధిని పట్టాలెక్కించిన రామగుండం రాజ్ ఠాకూర్

**- రెండు గ్యారెంటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**
**- నియోజకవర్గంలో మొదలైన మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు**
**- మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా పల్లెవెలుగు, ఎక్స్'ప్రెస్ సర్వీసులు ఉచితం**
**- తెల్లరేషన్ కార్డుదారులకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం**

(రామగుండం - తేజవ్యాస్ బెస్త స్టేట్ బ్యూరో)







రామగుండంలో గ్యారెంటీ పథకాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు డిసెంబర్ 7న కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన హామీల్లో రెండు గ్యారెంటీలను మొదలుపెట్టింది.

### శ్రీకారం చుట్టిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్..

ఇందులో భాగంగానే నియోజకవర్గంలో మహిళలందరికీ ఉచితంగా టీఎస్ఆర్టీసీ బస్సు సర్వీస్, తెల్ల రేషన్ కార్డుదారులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందింటే రెండు గ్యారెంటీ పథకాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శ్రీకారం చుట్టారు.

### 90 బస్సులు ఏర్పాటు..

ఈ మేరకు గోదావరిఖని డిపోలోని 57 పల్లె వెలుగు బస్సులు, 18 ఎక్స్ ప్రెస్ బస్సులు, 15 జెఎన్ఎన్'యూఆర్ఎమ్ బస్సులు మొత్తంగా 90 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు.

### మహాలక్ష్మి గ్యారెంటీ..

1. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం
2. మహిళా సాధికారత దిశగా తొలి అడుగు
3. తెలంగాణలోని అన్ని పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీమెట్రో సర్వీసుల్లో ప్రయాణం ఫ్రీ
4. మహిళా ప్రయాణికులకు ప్రయాణ దూరంపై పరిమితి లేదు
5. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలు ఆధార్ కార్డు చూపించాలి

### అందరికీ వైద్యం - రాజీవ్ ఆరోగ్య శ్రీ ..

1. పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం
2. రాజీవ్ ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉన్న ఆస్పత్రుల్లో తక్షణమే అమలు
3. ప్రతి తెల్లరేషన్ కార్డుదారులకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588